# అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

-మొదటిపేజీ తరువాయి

సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.
ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంచడం ఏంటి..? ఇంత అన్యాయం ఎప్పుడైనా ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కనీసం కలిసి మాట్లాడటానికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా ఉద్యోగ సంఘాలను అవమానించడం భావ్యమా..? విన్నపాలు వినే తీరికకూడా లేదా ఈ ముఖ్యమంత్రికి..? అని నిలదీశారు.
కొత్త పీఆర్సీ వేసి ఆరు నెలల్లోనే సిఫారసులు అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది వాస్తవం కాదా..? 11 నెలలు గడిచినా రెండో పీఆర్సీ నివేదికను ఎందుకు తెప్పించుకోలేదు..? సీపీఎస్ రద్దు చేసి.. ఓల్డ్ పెన్షన్ స్కీం తిరిగి తెస్తామని మాటిచ్చి.. ఇప్పుడు బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటే ఎట్లా..? తెలంగాణ ఉద్యమంలో.. స్వరాష్ట్ర ప్రగతిలో కీలక భూమిక పోషించిన ఉద్యోగ వర్గాల సమస్యలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం..! అని కేటీఆర్ మండిపడ్డారు.
నెలల తరబడి జీతాల్లేక చిరుద్యోగులు%ొ% కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది అల్లాడిపోతున్నారు..! ఆశాలు.. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలకు దిక్కుమొక్కు లేదు..! ఏఈవోల పనిభారం బాధ.. ఆవేదన వినకుండా వందల మందిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దుర్మార్గం..!



ఉద్యోగుల మీద కక్ష కట్టడం మంచిది కాదు.. వాళ్ల సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టండి..! అని కేటీఆర్ తెలిపారు.

**కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్**

హైదరాబాద్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కేటీఆర్ వాంగ్మూలాన్ని 30 నిమిషాల పాటు నమోదు చేసింది నాంపల్లి స్పెషల్ కోర్టు.
కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం..
సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న నాకు కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం కలిగించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి అని, వాటి గురించి వివరాలు చెప్పగలరా అని కేటీఆర్‌ను జడ్జి ప్రశ్నించారు. అయితే ఒక మహిళ పట్ల తనకున్న గౌరవం నేపథ్యంలో%ొ% కొండా సురేఖ సాటి మహిళ సమంతతో పాటు నాపై చేసిన అతినీచమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తిరిగి చెప్పడం ఇష్టం లేదని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల తాలూకు పూర్తి రాతపూర్వక ఫిర్యాదును మీ ముందుంచానని కేటీఆర్ తెలిపారు. ఆమె వ్యాఖ్యలను నేరుగా నేను తన నోటితో చెప్పలేను అని కోర్టుకు విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కుట్రపూరితంగా తనపై అసత్యపూరిత వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్. బాధ్యత గల పదవిలో ఉన్న మహిళా మంత్రి నా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్.. 18 ఏండ్లుగా నాకు తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు నాకు ఫోన్ చేసి చెప్పారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి. నాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

# నిషేధిత జాబితాలోకి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

-మొదటిపేజీ తరువాయి

శివారులోని చాలా పంచాయతీలలో లేఅవుట్లు వేశారు. ఇందులో బాలాపూర్, కమ్మగూడ, మన్నెగూడ, ఆదిభట్ల, మంగళపల్లి, అబ్దుల్లా పూర్ మెట్, గుర్రం గూడ, నాదర్ గుల్, తుర్క యాంజిల్, వంటి గ్రామాలలో వందలాదిగా పంచాయతీ లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. అయితే వీటిని హెచ్ఎండిఏ ఏర్పడక ముందే ఏర్పాటు చేశారు. ఆపై విక్రయించారు కూడా. హెచ్ఎండిఏ తెరపైకి వచ్చిన తర్వాత ఈ లేఅవుట్లలో చాలా వరకు క్రమబద్ధీకరించారు. ఇందులో ఏకంగా భారీ భవంతులు నిర్మించారు. నగరం విస్తరించడంతో ఇవన్నీ కూడా అత్యంత విలువైనవిగా మారాయి. అయితే ఇందులో కొన్ని లేఅవుట్లను క్రమబద్ధీకరించలేదు. ఇందులో ప్లాట్లను కొనుగోలు చేసిన వారు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో వారు కొనుగోలు చేసిన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని వార్తలు రావడంతో ఆందోళన చెందుతున్నారు. సామాజిక మధ్యమాలలో వీటిపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. కొనుగోడు దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. హెచ్ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను "ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం" ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు. సెక్షన్ 22 ఏ (1)(ఈ) కింద బ్లాక్ లిస్ట్ లో పెట్టామని అధికారులు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఉన్న భూములు, లే అవుట్లను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయదు. పైగా ఆ సర్వే నెంబర్లలో ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అధికారుల వద్దకు వస్తే అడ్డగించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అనధికారిక లే అవుట్లను.. వివాదాలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఇలాంటి లేఅవుట్ల వల్ల భూవివాదాలు పెరిగిపోతుండడం.. కోర్టులలో కేసులు నడుస్తుండడం వల్ల ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూముల యజమానులు భయపడిపోతున్నారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు కూడా అవకాశం లేకపోవడంతో వారంతా ఆందోళనలో కూరుకు పోయారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.




నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి
హైడ్రా స్పీడ్ తగ్గిందా? లేక తెర వెనుక పని చేసుకుంటూ పోతోందా? రెండు వారాలుగా హైదరాబాద్‌లో హైడ్రా ఎందుకు సైలెంట్ అయ్యింది? నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు చాలా మందిని వెంటాడుతున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చింది హైడ్రా వ్యవస్థ. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పేరుతో వచ్చింది. మొదట్లో యమ దూకుడు ప్రదర్శించింది. ఆ తర్వాత మెల్ల మెల్లగా సైలెంట్ అయిపోయింది. ఇందుకు కారణమేంటి?హైడ్రా తన చర్యలను వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు కూల్చిన వ్యర్థాలను తొలగించిన నిర్మాణదారుణలకు నోటీసులు ఇచ్చింది. రెండు నెలల కిందట అంటే ఆగస్టు 14న నిజాంపేట్ ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాలను మూడింటిని నేల కూల్చింది. హైడ్రా తన పని తాను చేసుకుపోయింది.వ్యర్థాల్లో ఉన్న ఐరన్‌ను తీసుకెళ్లారు. వ్యర్థాలను అక్కడే వదిలేసి సైలెంట్ అయ్యారు నిర్మాణదారులైన బిల్డర్లు. ఈ వ్యవహారంపై హైడ్రా దృష్టి పెట్టింది. కూల్చిన వ్యర్థాలను తొలగించాలంటూ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎర్రకుంట చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగిస్తోంది హైడ్రా. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు నాలాలపై హైడ్రా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా సిటీలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. నాలాలను పరిశీలించారు.. వాటిలో చాలా వరకు చెత్త చెదారంతో మూసుకుపోయాయి. దానిపై అక్రమ షాపులు వెలిశాయి.అలాగే ట్రాఫిక్ జామ్ అవుతున్న ఏరియాల్లో ఫుట్‌పాత్‌లపై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమ కట్టడాలు అడ్డుకోగలిగితే ఎలాంటి వరదలు వచ్చినా కొంతలో కొంత హైదరాబాద్ సేఫ్ అవుతుందని అంటున్నారు సామాన్యులు.

# జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఘటన జరిగిన వెంటనే జీవన్ రెడ్డితో మాట్లాడానని చెప్పారు. జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కొత్తగా వచ్చిన నాయకులు పాత నాయకులను కలుపుకోవాలని సూచించారు. జగిత్యాలలోనే కాదు ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు.

**నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చింది**

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇవాళ మరోసారి తన ఆవేదన వెల్లగక్కారు. కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి కోపం లేదని.. ఇది తనకు సొంతిళ్లు లాంటిదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని.. కానీ ఇప్పుడు తన అనుభవమే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒక అశక్తుడిలా మారిపోయానని.. నాలుగు నెలలుగా అవమానాలకు గురవుతున్నానని బయటపెట్టారు. నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.
కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ విధానాలకు ఫిరాయింపులు వ్యతిరేకమని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఫిరాయింపులు మంచిది కాదని హైకమాండ్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక దానిపై నిర్ణయం పార్టీ ఇష్టమేనని తెలిపారు. ఫిరాయింపులపై తన నిర్ణయం మాత్రం మారదని స్పష్టం చేశారు.
ఫిరాయింపుల కారణంగా బీఆర్ఎస్ ఎవరో.. కాంగ్రెస్ ఎవరో అర్థం కావడం లేదని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసలైన కాంగ్రెస్ నేతలు కూడా తాము కాంగ్రెస్సే అని



చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉందని తెలిపారు. ఎంఐఎంను మినహాయించినా కాంగ్రెస్ సుస్థిరంగానే ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కోరారు. పార్టీ ఫిరాయిస్తే సస్పెండ్ చేయాలని చట్టంలోనూ ఉందని గుర్తుచేశారు.

**మాదే అసలైన కాంగ్రెస్ కుటుంబం: సంజయ్‌కుమార్**

జగిత్యాలలో తమదే అసలైన కాంగ్రెస్ కుటుంబం అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇదే జీవన్ రెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చేసి నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రివర్గంలో చేరి ఇంకో పార్టీతో కలవలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో తనకు అవకాశాలు రాకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాల్సి వచ్చిందని సంజయ్‌కుమార్ తెలిపారు. తాను ఇంకా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. దానికి జీవన్ రెడ్డి పదే పదే పార్టీ ఫిరాయింపులు అని మాట్లాడటం సమంజసం కాదని సూచించారు. జీవన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని విమర్శించారు.

## "తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు.

-మొదటిపేజీ తరువాయి

భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా" అంటూ స్ట్రాంగ్ ఆన్సర్ ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు. ఆయన సుద్దపూస అనుకుంటున్నాడేమో.. ఆయన భాగోతం ప్రజలకు తెలుసు అంటూ అంటూ కేటీఆర్‌పై సెటైర్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసన్నారు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని.. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తానని వెల్లడించారు. " మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం... చట్టం, న్యాయం ప్రకారం కూడా ముందుకు వెళతాం" అని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ పత్రికా ప్రకటనను విడుదలచేశారు.

**కేటీఆర్ లీగల్ నోటీసు ఇదే..**

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు. బండి సంజయ్ కామెంట్స్ తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, ఫోన్ ట్యాపింగ్ చేశానని, కేసుల నుంచి తప్పించుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్యంగా కలిసిపోయానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని మాజీ మంత్రి సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయని దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా డ్రగ్స్ ఆరోపణలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

## కషాయంలో టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి యాక్టివిటీస్ లేకపోవడంతో హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది.బీజేపీ రాష్ట్ర నాయకత్వం మొదట్లో మెంబర్ షిప్ డ్రైవ్ ను ఉత్సాహంగానే ప్రారంభించింది. కానీ అనుకున్న స్థాయిలో మద్దతు లభించడం లేదనే చర్చ జరుగుతుంది. నేతల నుంచి పూర్తి స్థాయిలో సహకారం లేకపోవడంతో నేటికీ దాదాపు 23 లక్షల సభ్యత్వాలు మాత్రమే చేయించగలిగారు. తెలంగాణలో బీజేపీ చేపట్టిన సబ్యత్వ నమోదు డ్రైవ్ ద్వారా మొత్తం 25 లక్షల సభ్యత్వాలు నమోదైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 8న నుంచి ఈ మెంబర్‌షిప్ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్తవానికి ఈ డ్రైవ్ ను సెప్టెంబర్ 2 నుంచే ప్రారంభించాలని పార్టీ భావించినా భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసింది. గత నెల 8న కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 23 లక్షల వరకు సభ్యత్వాలు నమోదవ్వగా అందులో 16 లక్షలు నేరుగా మరో 7 లక్షలకు పైగా సభ్యత్వాలు మిస్డ్ కాల్ ద్వారా వచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సభ్యత్వ నమోదుకు కమలం పార్టీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభారీల పేరుతో ఇన్చార్జులను నియమించింది. అయినా సకాలంలో సగం లక్ష్యాన్ని కూడా రీచ్ కాకపోవడంతో అధిష్టానం గడువు పొడిగించింది. ఇప్పుడా గడువు కూడా నాలుగు రోజుల్లో ముగియనుంది. కాని సగం సభ్యత్వాలు కూడా కంప్లీట్ అవ్వకపోవడంపై పార్టీ హైకమాండ్ ఆగ్రహంగా ఉందంటున్నారు. తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సభ్యత్వ నమోదు కంప్లీట్ అవ్వకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. మరో 15 రోజులు డెడ్ లైన్ విధించి వెళ్లారు. 15 రోజుల తర్వాత మరోసారి రివ్యూ నిర్వహిస్తానని, అప్పటి వరకు కంప్లీట్ అవ్వాలని స్పష్టంచేశారు. ఆ డెడ్ లైన్ ముగిసినా దాదాపు 20 లక్షల సభ్యత్వాలే చేయడంపై హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ గడువును మరోసారి పొడిగించారు. ఈనెల 24 వరకు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. అంటే మరో 3 రోజులు మాత్రమే మిగులుంది.ఇంత తక్కువ సమయంలో ఇంకా 30 లక్షల సభ్యత్వాలు చేయడం సాధ్యమేనా..? అనే సందేహాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఆ క్రమంలో తొలుత నిమమించిన ఇన్చార్జులకు అదనంగా తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పార్టీలో కీలక నేతలకు మెంబర్‌షిప్ బాధ్యతలు అప్పగించారు. కానీ అందులో కొందరు ఇన్చార్జులుపట్టించుకోకపోవడం, పట్టించుకున్నా రాష్ట్ర నాయకత్వం వారి మాట వినకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపాలు, రోజు ఏదోక పంచాయితీతో రచ్చచేయడం వంటి అంశాలు సభ్యత్వ నమోదుకు అడ్డంకులయ్యాయని తెలుస్తోంది.అందుకే వారిని తొలగించి కొత్త సమస్యను తెచ్చిపెట్టుకోవడం కన్న పాత కమిటీని అలాగే కొనసాగించి అదనంగా కీలక నేతలకు సభ్యత్వ నమోదుపై సమీక్షలు చేపట్టాలని ఆయ జిల్లాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇన్చార్జులను అసంతృప్తికి గురిచేస్తే పార్టీకి డ్యామేజ్ అవుతుందన్న ఉద్దేశ్యంతో సభ్యత్వ నమోదుపై రివ్యూ బాధ్యతలు ఇతరులకు కేటాయించారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అయ్యేందుకు స్టేట్ నాయకత్వం చేస్తున్న కసరత్తు ఫలిస్తుందా.? అంతర్గత కుమ్ములాటలతో సభ్యత్వ నమోదులో విఫలమవుతారా? ప్రభారీలుగా పిలుచుకునే ఇన్చార్జులతో పాటు అదనంగా సభ్యత్వ నమోదు సమీక్షల పేరిట జిల్లాల బాధ్యతలు అప్పగించిన నేతలు రోజుల వ్యవధిలో 30 లక్షల టార్గెట్ ను రీచ్ అవుతారా..? లేదా..? అనేది అటుంచుతే సభ్యత్వ నమోదు ఇంచార్జీగా వున్న అభయ్ పాటిల్ మాత్రం రాష్ట్ర నేతల తీరుపై గుర్రుగా వున్నారంటున్నారు. ఇప్పటికే ఆయన పలుమార్లు నేతలకు సభ్యత్వ నమోదుపై సీరియస్ గా సూచనలు చేసి వున్నారు. మరి రాష్ట్ర నేతలు తమ ఇచ్చిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించి, టార్గెట్ రీచ్ అయ్యి అభయ్ పాటిల్ దగ్గర మార్కులు కొట్టేస్తారా ? లేక ఆయన ఆగ్రహానికి గురవుతారా? అనేది చూడాలి

## నాగార్జున పరువునష్టం దావా...

## కోర్టులో కొండా సురేఖ రిప్లై దాఖలు

**కొండా సురేఖ తరఫున రిప్లై దాఖలు చేసిన న్యాయవాది గుర్మీత్ సింగ్**

**తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసిన కోర్టు**

**ఇదివరకే నాగార్జున సహా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు**



సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాకు సంబంధించి మంత్రి కొండా సురేఖ నాంపల్లి ప్రత్యేక కోర్టులో రిప్లై ఫైల్ చేశారు. నాగచైతన్య, సమంత విడాకుల విషయంలో నాగార్జునపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. నాగార్జున సహా సాక్షుల వాంగ్మూలాన్ని కోర్టు ఇదివరకే నమోదు చేసింది. ఈ క్రమంలో తాజాగా, మంత్రి రిప్లైని ఫైల్ చేశారు. మంత్రి తరఫున ప్రముఖ న్యాయవాది గుర్మీత్ సింగ్ కోర్టులో సమాధానాన్ని ఫైల్ చేశారు. అనంతరం కోర్టు తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. నాగార్జునపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలను టాలీవుడ్ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు.

# ఈసిజి మిషన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

(కనిగిరి అక్టోబర్ 23 జనంరిపోర్టర్ ) నూతనంగా కనిగిరి ప్రభుత్వాసుపత్రికి వచ్చిన ఈసిజి మెషిన్ ను స్థానిక శ్యాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధువారం పరిశీలించారు.హార్ట్ స్టోక్ వచిన వారికీ సత్వరవే చికిత్స అందించేటట్లు ప్రభుత్వవైద్యాశాలలో పలువురు దాతల సహకారంతో ప్రవేట్ వైద్యశాలల్లో అందించే అదునాతన వైద్యాన్ని ఇక్కడ అందించేందుకు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా బుధువారం ఈసిజి మిషన్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాశాల వైద్యధికారులు, సిబ్బంది పాల్గొన్నారు




# వరేణ్య తేజ పాప పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ

అక్టోబర్ 23 పొదిలి జనం రిపోర్టర్ ఈరోజు హైదరాబాద్ కి చెందిన శ్రీ విశ్వదేవ్ గారు, శ్రీమతి వాణి గారు దంపతులు వారి పాప, చిన్నారి వరేణ్య తేజ పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగ్ రక్ష క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పొదిలి లోని కాలేజీ రోడ్డులో నిరుపేదలకు అన్నదానం ఏర్పాటు చెయ్యడం జరిగింది భోజనం అందుకున్న పేదలు వరేణ్య తేజ పాప ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల ఫోరమ్ మీడియా అధికార ప్రతినిధిగా మధుకర్

హసన్ పర్తి మండలం అక్టోబర్ 23 జనం రిపోర్టర్ హసన్ పర్తి :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన రామంచ మధుకర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ బుదవారం మధుకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు.మధుకర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో హసన్ పర్తి మండలంలో చురుకుగా,క్రియాశీలకంగా పని చేశారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు తన వంతు సహకారాలు అందిస్తానని,తన నియమకాని సహకరించిన జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ ,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు , చిలువేరు రమేష్,హాసన్ పర్తి మండల అధ్యక్షుడుబుర్ర రవీందర్ గౌడ్, ఉద్యమకారులు అందరికీ మధుకర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



# ఆటో డ్రైవర్ కు మూడు రోజులు జైలు శిక్ష, మూడువేలు జరిమానా

(కనిగిరి అక్టోబర్ 23 జనంరిపోర్టర్ )మద్యం సేవించి వాహనం నడిపిన ఆటో డ్రైవర్ కు మూడు రోజులు జైలు శిక్ష, మూడు వేల రూపాయలు జరిమానాను కనిగిరి జేయఫ్ సియం కోర్టు విధించినట్లు స్థానిక ఎస్ఐ టి. శ్రీరామ్ బుధువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోనికి వెళ్ళితే మంగళవారం రాత్రి పామూరు బస్టాండ్ ఆవరణలో ఎస్ఐ శ్రీరామ్ డ్రింక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తుండగా మద్యం తాగి ఆటో నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని స్థానిక జేయఫ్ సియం కోర్టులో ప్రవేశపెట్టడంతో జడ్జి మూడు రోజులు జైలు శిక్ష తోపాటు మూడు వేల రూపాయలు నగదు జరిమానవిధించినట్లు ఆయన తెలిపారు




# రైతులకు సామూహిక ఎలుకల నివారణకు అవగాహన



రేపల్లె అక్టోబర్ 23 జనం రిపోర్టర్ నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం బొర్రా వారి పాలెం సచివాలయ ప్రాంగణంలో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వేసన సోమయ్య నాగ ముత్యాలమ్మ మాట్లాడుతూ పొలాల్లో ఎలుకల బోను మరియు బుట్టలు ఉపయోగించి పైరు తొలి దేశంలోనే ఎలుకలు నియంత్రించాలని అదేవిధంగా ఎలుక బోరియాల్లో ఉదర యంత్రాన్ని ఉపయోగించి పొగ పెట్టి చంపాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సైకం శివకృష్ణ మాట్లాడుతూ ఎలుకల నిర్మూన కు వాడు రసాయనాలలో ప్రధానంగా రక్తస్రావం జరిగి చనిపోవటానికి ఏక మోతాదుగా వాడే బ్రోమోడయోలోన్ మందు. ఈ రసాయనం నూకల ఎరలో వాడవలసి ఉంది .ఎలుకలు సాధారణంగా ఐదు నుండి ఆరు రోజుల్లో చనిపోతాయి. ఈ మందు వాడినప్పుడు ఎలుకలు దాహం వేసి నీటి కొరకు బయటికి వెళ్లి చనిపోవడం వల్ల మరణించిన ఎలుకలు చాలా మటుకు మనకు కనిపించవు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలోన్ మందును ఉచితంగా సరఫరా చేయుచున్నారు హెక్టారుకు 10 గ్రాముల మందును వాడాలి. 100 గ్రాముల విషపు ఎర తయారీకి రెండు గ్రాముల మందును, 96 గ్రాములు నూకలు, రెండు గ్రాముల నూనె కలిపి సజీవ బోరియకు 10 గ్రాముల చొప్పున పొట్లాలు పెట్టాలని ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో బొర్రా వెంకటేశ్వరరావు, పిచ్చయ్య కిషోర్, తిరుపతమ్మ, విఆర్ఓ సుభాని, సచివాలయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# దాట్లవారిగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

జనం రిపోర్టర్ జీలుగుమిల్లి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దాట్లవారిగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని దాట్లవారిగూడెం గ్రామానికి రైతు తెల్ల ముత్తమ్మ పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని అగ్రికల్చర్ ఏవో గంగాధరం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో వచ్చేటువంటి తెగుళ్లు నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉపయోగించే జీవామృతాన్ని పొలాల్లో పిచికారి చేయడం వల్ల అధిక దిగుబడిని ఇస్తుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు కూడా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ పద్ధతుల్లో రైతులు అందుబాటులో ఉండే విధంగా విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ నవీన్ మనీ మాల, వెటర్నరీ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వీహెచ్ఏ ప్రియాంక మాధురి, ఏ హెచ్ వి ఎం. ప్రియాంక , రైతులు కారం కుమార్ స్వామి, కారం పాపారావు, కోసం చెల్లమ్మ, బుద్ధులు పుల్లయ్య, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# దుర్గం గ్రామంలో ఆరోగ్య శిబిరం

జనం న్యూస్ ,నార్పల, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా జీవించగలమని సర్పంచ్ సాకే. రామాంజనేయులు, బి. పప్పూరు వైద్యులు మహేంద్ర నాథ్ పేర్కొన్నారు. సిద్ధ రాచర్ల పంచాయతీలోని దుర్గం గ్రామంలో 104 వైద్య శిబిరాన్ని, డ్రై డే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. నివాసాలకు సమీపంలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అప్పుడే దోమల నివారణకు సాధ్యమవుతుందని తెలిపారు. ఆరోగ్యంగా జీవించడానికి అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్పి శివకుమార్, అమృతాంజలి, ఏఎన్ఎం ఫరీదా, ఆశా వర్కర్ నారాయణమ్మ, క్లాప్ మిత్ర సోమశేఖర్, 104 సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# 28న విజయవాడలో విజ్ఞాపన దీక్ష

జనం న్యూస్, నార్పల: విజయవాడ నగరంలో ఈనెల 28న అగ్రిగోల్డ్ ఏజెంట్స్, కస్టమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాపన దీక్ష నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు నారాయణప్ప తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు భారీగా తరలి రావాలని నారాయణప్ప కోరారు.



# వ్యర్థాలు రోడ్లపై వేస్తే చర్యలు తప్పవు

పొన్నూరు అక్టోబర్ 23. జనం రిపోర్టర్: పొన్నూరు పట్టణంలోని కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ ను బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పరిశీలించారు. మార్కెట్లో చెత్త వ్యర్థాలు రోడ్లపై వేయటం గమనించి కమిషనర్ వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని చెత్త వ్యర్థాలు రోడ్లపై వేస్తే వ్యాపారస్తులకు అపరాధ రుసు%శీ% విధిస్తామని హెచ్చరించారు. వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించి సహకరించాలని సూచించారు. మార్కెట్ ముందు ఆక్రమణలు వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ శానిటరీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






# నాగల్ కడుమూరులో దేవేంద్రచార్యుల దివ్య ఆరాధన మహోత్సవాలు

**– 72వ దివ్య ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి, రాజా సోం భూపాల్**

అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 23 జనం రిపోర్టర్ వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని నాగల్ కడుమూరు గ్రామంలో 72 సంవత్సరాల క్రితం శ్రీశ్రీశ్రీ జగద్గురు దేవేంద్ర ఆచార్యుల స్వామీజీ సజీవ సమాధి అయ్యారు. ఆయన సమాధి దగ్గర మఠాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాల ప్రజలు ఆయన దివ్య ఆరాధన మహోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం జరిగిన దివ్య ఆరాధన మహోత్సవాలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అమ్మాపురం సంస్థానాధీశులు రాజా సోం భూపాల్ గాయత్రి మఠం పీఠాధిపతి శ్రీ జగద్గురు శ్రీ కాతేంద్ర స్వామి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. దేవాలయ నిర్వాహకులు నరసింహ చా రి గ్రామ కాంగ్రెస్ నాయకులు జగన్ రెడ్డి తో పాటు పలువురు ఎమ్మెల్యే అమ్మాపురం దొరకు ఘన స్వాగతం పలికారు. దేవాలయంలో అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ నాగల్ కడుమూరు కాంగ్రెస్ నాయకులు నరసింహులు గౌడ్ కె బి వెంకటేష్ వెంకటేశ్వర రెడ్డి బండ రాజారెడ్డి మహిముద్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# విజ్ఞాన్స్- ఐసీఏఆర్ ఎన్ఏఏఆర్ఎంల మధ్య అవగాహన ఒప్పందం:

పొన్నూరు అక్టోబర్ 23. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్‌జె యూనివర్సిటీ %–% హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ %–% ఎన్ఏఏఆర్ఎమ్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ %–% ఎన్ఏఏఆర్ఎమ్ డైరక్టర్, ఏ%–%ఐడియా ప్రెసిడెంట్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావుతో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టలను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ%–%అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ %–% ఎన్ఏఏఆర్ఎమ్ డైరక్టర్, ఏ%–%ఐడియా ప్రెసిడెంట్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

(కనిగిరి అక్టోబర్ 23 జనంరిపోర్టర్ ) మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు . అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసెఫ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ మార్కాపురంలో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 16 రోజుల సమ్మె కాలానికి మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనిగిరి మున్సిపాలిటీలో 60 వేలకు పైగా జనాభా 20 వార్డులు ఉండగా 68 మంది కార్మికులు ఎలా సేవలు అందిస్తారని అన్నారు. కనిగిరిలో పారిశుధ్యం అధ్వానంగా తయారవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని విమర్శించారు.కరోనాకాలంలో పనిచేసిన వారికి వేతనాలు చెల్లించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికుల పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్ ప్రసాద్, ఓబయ్య, లక్ష్మయ్య ,రవి, ఆనంద్ ,ఎలీషా ,రవణమ్మ, అంకమ్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

రేపల్లె అక్టోబర్ 23 జనం రిపోర్టర్ రేపల్లె పట్టణ 28వ వార్డు కు చెందిన హేమ నాగశ్రీలి అనారోగ్యంతో బాధపడున్నా సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సూచనలు చొరవతో వైద్య ఖర్చులు కొరకు అవసరమగు 6లక్షల%బూజ (జవీ=ఖీ%) లెటర్ ను హేమ నాగశ్రీ కీ అనగాని శివప్రసాద్అందచేశారు . నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలియజేశారు తన సోదరుడు మంత్రి శివప్రసాద్ బాధితులకు అండగా నిలవడంలో ముందుంటారని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన పోలీసుల దగ్గర తెలియజేశారు



## పోలవరం వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం



జనం రిపోర్టర్ పోలవరం ఏలూరు జిల్లా పోలవరం మండలం పోలవరం గ్రామంలో పట్టెడన్నం ఆకలితో ఉన్నవారికి పెట్టి వారి కడుపు నిండిన తర్వాత వాళ్ల కళ్ళల్లో ఆనందం చూసి ఆవేదనకు గురయ్యానని కంచర్ల విజయకుమార్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పోలవరం మహాత్మా గాంధీ గోదావరి ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధుల ఆశ్రమంలో అనాధలుగా ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టానని తెలిపారు. పుట్టినరోజు వేడుకలు, కథా కార్యక్రమాలకు ఇలాంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా ఆ దేవుడు ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. కనుక పుట్టినరోజు వేడుకలు ఇలాంటి వృద్ధుల మధ్య చేసుకోవడం పట్ల చాలా ఆనందాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

## సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని పాఠశాలలో విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (జనం రిపోర్టర్ ) విద్యార్థులు రాసిన వ్యాసాలను 28.10.2024 రోజు వరకు ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. వ్యాసరచనలకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ఆన్లైన్ లో https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj 7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1 : ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ వరకు (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం), కేటగిరి-2: డిగ్రీ అండ్ స్టూడెంట్స్ కు (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర)అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 28 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని అన్నారు.

## సిపిఎం సీనియర్ నేత సత్యనారాయణ మృతికి సంతాపం.



రాజవొమ్మంగి, అక్టోబర్ 23 జనం రిపోర్టర్:సిపిఎం సీనియర్ నేత,సిఐటియు జిల్లా నాయకులు గుండెపోటుతో పూనెం సత్యనారాయణ(54) హఠాన్మరణం నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు సిపిఎం సిఐటియు మండల నాయకులు పి రామరాజు, టి శ్రీను,కె వెంకటలక్ష్మి,కె జగన్నాథం,కె సూరిబాబు, తదితరులు బుధవారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పూనెం సత్యనారాయణ అనేక ఏళ్లుగా సిపిఎం సీనియర్ నేతగా విలీన మండలాల్లో విశేష సేవలు అందించారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని పార్టీ కోల్పోయిందని,ఆయన మరణం పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

జనం న్యూస్, నార్పల, పశు వైద్యశాఖ అధికారులు బొందలవాడ, నడిమిదొడ్డి గ్రామాల్లో మేకలు, పొట్టేళ్ల పెంపకం దారులకు నట్టల నివారణ మందును బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయం అధికారిని డాక్టర్ లక్ష్మి హాజరయ్యారు. జీవాలకు నట్టల నివారణ మందు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను జీవాల పెంపకం దారులకు తెలిపారు. నట్టల నివారణ మందు పంపిణీ ఈనెలాఖరు వరకు పంపిణీ జరుగుతున్నట్టు, జీవాల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశు వైద్యులు డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.



## పోస్టాఫీసు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రేపల్లె అక్టోబర్ 23 జనం రిపోర్టర్ రేపల్లె పోస్ట్ మాన్ అయిన అభిలాష్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ నాలుగు లక్షల 33 వేల ఎనిమిది వందలు సేకరించిన సందర్భం ఎక్సగా రేపల్లె సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఏడుకొండలు అభినందించారు బుధవారం పెద్ద పోస్ట్ ఆఫీసు దగ్గర జరిగిన పోస్ట్ ఆఫీస్ వారి ఆధ్వర్యం లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సు లో రేపల్లె సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్నెంట్ కే ఏడుకొండలు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లోని పథకాలు గురించి వివరించారు. అర్ డి,మరియు ఆడపిల్లల కొరకు సుకన్య సమృద్ధి యోజన పథకం మరియు పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు ఐపి పి బి ఆర్ మేనేజర్ రామిరెడ్డి , ఎం ఓ నరేంద్ర, కిరణ్ మరియు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు




## కమిషనరేట్ లో ఘనంగా గ్యార్మీ (జెండా) పండుగ.

**- పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించిన రామగుండం సిపి ....**

**- ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ....**

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....**

రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 23. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్ , పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని మదర్స లో ఉండే పిల్లలకు సిపి బట్టలను అందచేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసీపీ ఏఆర్ సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్, సిఐ లు,ఇన్స్పెక్టర్స్ ,వివిధ వింగ్స్ లోని ఎస్ఐ లు సిబ్బంది ,ఎఆర్ సిబ్బంది,స్పెసిఅపాల్ పార్టీ ,హోం గార్డ్స్ , ముస్లిం మతపెద్దలు , సోదరులు పాల్గొనారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎంపిటిసి రజిత చేరాలు ఈ రోజు సీతంపేట గ్రామం లో జాడి భిక్షపతి తల్లి జాడి పోసమ్మ, మృతి చెందగా విషయం తెలుసుకున్న సీతంపేట గ్రామ మాజీ ఎంపిటిసి రజిత చేరాలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జనగాం సారయ్య,గోల్లే రాజయ్య, కామెర తిరుపతి, గొల్లే రవి, బౌతు శ్రీను, బౌతు రమేష్, దుర్గం సమ్మయ్య, మంగలి శ్రీను,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## పొలం పిలుస్తోంది

(కాకుమాను అక్టోబర్ 23 జనం రిపోర్టర్) మండల పరిధి బోడిపాలెం, కోతి వాని పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమమును నిర్వహించినట్లు మండల వ్యసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి మాట్లాడుతూ రైతులు పైరుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరి పైరు ల లో దోమ ఉన్నందున రైతులు ఇమిడా క్లోప్రిడ్ 2%ఎశ్రీ/శ్రీ% అనగా 200 లీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేయాలని చెప్పారు. రైతులు ప్రకృతి వ్యవసాయం కూడా పాటించాలి అని ప్రకృతి వ్యవసాయం ద్వారా నివారించడానికి ప్రయత్నం చేయాలని, ఆవు పేడ , ఆవు మూత్రం, వేపాకులను దంచి పిచికారి చేయడం వలన దోమ ఉధృతి తగ్గుతుందని మరియు రైతులకు ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియచేశారు. గ్రామ రైతులు తైవాన్ ఇంజన్లు మరియు టార్పాలిన్ పట్ట లు అడుగగా ప్రభుత్వం పరిశీలిస్తుంది. అవి త్వరలో రైతులకు అందిస్తారని తెలియచేశారు. ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు ఈ పంట రసీదు ను రైతు సేవ కేంద్రాల నుండి తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యమంలో వెటర్నరీ అధికారి యు. పరమాత్మ , బొడిపాలెం పంచాయతీ కార్యదర్శి పి. రమణయ్య , కోతి వాని పాలెం పంచాయతీ కార్యదర్శి కె. జాకబ్ డానియెల్ , విఎఎ కె. సౌమ్య మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## భీమారంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

హసన్ పర్తి మండలం అక్టోబర్ 23 జనం రిపోర్టర్ హసన్ పర్తి సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ యాదవ్ అన్నారు. భీమారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయకు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. మంగళవారం హసన్ పర్తి మీడియా పాయింట్ జర్నలిస్టులు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి , సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం.సుభాష్ గౌడ్ ఇంటి నుండి భీమారం బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హైమద్, సందేల కిషోర్ దాడి చిరంజీవి సదానందం, ఓదెలు, సతీషు, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్ దేవ్ ,ఎర్ర కుమారు, సుమన్,తండమండ్ల శ్రీనివాస్ , పోగుల రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం....

**- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి..**

**- ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....**



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 23. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ, రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో లో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ వారు రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి క్యాంప్ ని ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ...అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బుల తో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము గా రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని మిమి ఆరోగ్య పరిస్థితి ని బట్టి ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు అనంతరం రక్తదానం చెసిన వారీకి ప్రశంస పత్రలను అందించి సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.బాస్కర్ , మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్సెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ మహేందర్,సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల పై సమీక్ష సమావేశం

రేపల్లె అక్టోబర్ 23 జనం రిపోర్టర్ కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు పై మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహిస్తారని అనగాని సోదరుడు అనగాని శివప్రసాద్ తెలియజేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పై ఈ నెల 24వ తేదీ గురువారం రేపల్లె టీడీపీ కార్యాలయం నందు మ"2.30 ని"ల నుంచి 5 గం" ల వరకు మన రాష్ట్ర రెవిన్యూ,రిజిస్ట్రేషన్లు %డ% స్టాంపుల శాఖామాత్యులు "అనగాని సత్యప్రసాద్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించెదరు. ఈ సమీక్ష కు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విచ్చేయనున్నారు అని తెలియజేశారు మ"2.30 గం"లకు నగరం మండలంలి,మ"3 గం"లకు నిజాంపట్నం మండలం సా"3.30 గం"లకు రేపల్లె రూరల్ మండలంలి, సా"4 గం"లకు రేపల్లె టౌన్లి, సా"4.30 ని"లకు చెరుకుపల్లి మండలం ఓటర్లపై సమీక్ష జరుగుతుందన్నారు కావున ఈ సమీక్ష సమావేశం నకు జనసేన బిజెపి నేతలు, టీడీపీ లిగ్రామ,వార్డు అధ్యక్ష,కార్యదర్శి లు,బూత్ కన్వీనర్లు,యూనిట్,క్లస్టర్ ఇన్చార్జ్ లు,మండల కార్యవర్గం,నియోజకవర్గ కమిటీ నాయకులు,జిల్లా,రాష్ట్ర నాయకులు,ప్రస్తుత/మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు జెడ్పీటీసీ లు పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరుచున్నాము అని అన్నారు

## దొంగలు, రౌడీలను బైండవర్ చేసిన ఎస్ఐ మాధవరావు




(హనుమంతునిపాడు అక్టోబర్ 23 జనంరిపోర్టర్ ) మండల పరిధిలో గతంలో పలుదొంగతనాలు, రౌడీయిజంచేసిన వ్యక్తులను హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు స్థానిక మండల తహసీల్దార్ ముందు హాజరు పరిచారు. వారు ఇక మీదట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండ వారిని తహసీల్దార్ దిలీఫ్ కుమార్ బైండవర్ చేశారు. వీరిలో నాలుగురు రౌడీయిజం చేసినవారు ఉండగా ఆరుగురు పలు దొంగతనాలకు పాల్పడిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీఫ్ కుమార్ మాట్లాడుతూ గతాన్ని వదలి ఇక మీదటైనా మంచి ప్రవర్తన కలిగిన ఉండాలని సూచించారు. ఇదే రోజు సాయంత్రం ఎస్ఐ మాధవరావు పలు వాహనాలను తనిఖీచేశారు. ఈ కార్యక్రమాలలో పోలీస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దళిత పేట అభివృద్ధిలో వివక్షత



(హనుమంతునిపాడు అక్టోబర్ 23 ) ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం వీరరాంపురం గ్రామంలో గత పది సంవత్సరాలుగా దళితపేట అభివృద్ధి పట్ల అధికారులు అధికారములో ఉన్న రాజకీయ పార్టీలు నాయకులు తీవ్రమైనటువంటి వివక్షను ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. వీరరాంపురం గ్రామంలో ఈరోజు పరిశీలన చేయడం జరిగిందన్నారు.గత పది సంవత్సరాలుగా దళిత పేటకు పోయేటువంటి రోడ్డు గుంతల మై మైవందని రాకపోకలకు తీవ్రంగమైన అంతరాయం కలుగుతుందని రెండు నుంచి మూడు అడుగుల లోతు లో గుంతలు ఏర్పడినాయని ఈ రోడ్డును అభివృద్ధి చేయుటకు గత పది సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేయగా గత ఐదు సంవత్సరాల క్రితం చిప్స్ తోలి వదిలేసారని వివరించారు.ప్రస్తుతం వరుస వర్షాల యొక్క ప్రభావంతో తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడి పెద్దపెద్ద నీటి కుంటలుగా మారినాయి అన్నారు.దళిత పేటలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఆటోలు టూవీలర్లు కూడా పోవటానికి సరైన రోడ్డు మార్గం లేదని తెలిపినారు గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సు వచ్చేదని ఈ బస్సు ఈ గుంతల రోడ్లలో నడపలేక సర్వీస్ను ఆపేసారని అత్యవసర పరిస్థితి వైద్యం కోసం వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడిచి పోవాల్సి వస్తుందని నడవలేని పేషెంట్లు గర్భిణీ స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దళిత వాడలో గుండా సాగర్ పైపులైన గ్రామం లేకపోతుందని కానీ దళితులు మాత్రం సాగరనీరు తాగే అర్హత నోచుకోలేదన్నా.గుట్టుపాటిపల్లి రోడ్డుకు లింకు చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని దళితవాడలో డ్రైనేజీ సౌకర్యం సాగరు తాగునీటి పాయింట్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళితులు కొండపోగు రాబర్ట్ నాగయ్య ఇస్మాయిల్ గోన నాగయ్య ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక రీచ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



నందలూరు, అక్టోబర్ 23, జనం రిపోర్టర్ మండలంలోని టంగుటూరు ఇసుక రీచ్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇసుక రీచ్ కు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఇసుక రీచ్ నుంచి రోజు వారి ఎంత ఇసుకను తరలిస్తున్నారు, ఎవరెవరు తీసుకెళుతున్నారు, వంటి వివిధ ప్రశ్నలను ఇసుక రీచ్ ను నిర్వహించే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ మన జిల్లాలో పక్కాగా అమలు అవ్వాలని, ఇందులో ఎటువంటి అవకతవకలకు తావివ్వరాదని అధికారులను ఆదేశించారు.

# సిఎస్ డిటిని కలిసిన డీలర్ సంఘ ప్రతినిధులు.

నరసాపురం,అక్టోబరు23: జనం రిపోర్టర్: నరసాపురం సివిల్ సప్లయ్స్ డిటి గా బాధ్యతలు స్వీకరించిన అయితం సత్యనారాయణను బుధ వారం నరసాపురం పట్టణం, మండల రేషన్ డీలర్ల సంఘం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈసందర్భం గా సంఘ అధ్యక్షుడు అధికారి వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కొనగళ్ళ బాబు, ట్రెజరర్ సర్వే శ్వరరావు సంఘ సభ్యులు బోకే ఇచ్చి సత్కరించారు. రేషన్ పంపిణీ ప్రతీ లబ్దిదారుడుకు చేరేందుకు డీలర్ల పూర్తి సహకారం అందించాలని పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావా లని డిటి సూచించారు.




# ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టండి: తహసిల్దార్.

పొన్నూరు అక్టోబర్ 23. జనం రిపోర్టర్:పొన్నూరు పట్టణంలోని సంస్కృత పాఠశాలలో దీపావళి సామాగ్రి అమ్మకపు స్టాల్స్ ను బుధవారం మండల తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హాక్ కమిషనర్ రమేష్ బాబు తో కలిసి పరిశీలించారు. స్టాల్స్ వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులు రాకపోకల మార్గాలను పరిశీలించి అగ్నిమాపక కేంద్రాన్ని కూడా ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.



# రీ సర్వే గ్రామసభ



(కాకుమాను అక్టోబర్ 23 జనం రిపోర్టర్) ప్రభుత్వము గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులు చోటుచేసుకొనడం చేత రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులు వద్ద ను%శీ%చి వారియొక్క అభ్యంతరములను తీసుకొని వాటిని త్వరితముగా పరిష్కరించవలసినది గా ఆదేశాలు ఇచ్చినారు. కాకుమాను మండలములో రీ సర్వే పూర్తి ఐయిన గ్రామాలు బోడిపాలెం మరియు కొల్లిమర్ల గ్రామాలు, వాటిలో మంగళవారం బోడిపాలెం గ్రామములో మరియు బుధవారం కొల్లిమర్ల గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటుచేసినాము. ఈ గ్రామ సభలలో డిప్యూటీ తహసీల్దార్ మరియు మండల సర్వేయర్ గ్రామ సర్వేయర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొని గ్రామములోని రైతులు వద్దనుండి అభ్యంతరములను స్వీకరించినారు. రెండు రోజులలో మొత్తము 190 అభ్యంతరములు వచ్చినవి తదుపరి వీటిని ప్రభుత్వ ఆదేశముల మేరకు త్వరితగతిన పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటామని తెలియ చేయటమైనది.

# విద్య రంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు




హసన్ పర్తి మండలం అక్టోబర్ 23 జనం రిపోర్టర్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై కదం తొక్కిన విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ సైన్స్ కాలేజ్ నుండి హన్మకొండ జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ హన్మకొండ కలెక్టరేట్ ముట్టడి, ధర్నా ఈనెల 27 లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇంద్ర పార్క్ నిర్వహిస్తాం వేలాది మందితో హైదరాబాదును దిగ్బంధిస్తాం పాల్గొన్న 3000మూడు వేల మంది విద్యార్థులు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల పెండింగ్స్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని ఎ.ఐ.ఎస్.ఎఫ్.హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ భాషా బోయిన సంతోష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 3000 మంది విద్యార్థులు భారీ ర్యాలీ తో కదం తొక్కుతూ హన్మకొండ కలెక్టరేట్ ను ముట్టడించి గంటసేపు ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బోయిన సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం వలన వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారి ఉన్నత చదువులకు దూరం కావలసిన పరిస్థితి రాష్ట్ర విద్యార్థి లోకానికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ విద్యార్థుల పట్ల, విద్య రంగా అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్కాలర్షిప్, ఫీజు మెంబర్స్ మెంట్, హాస్టల్ విద్యార్థుల మిస్ కాస్మోటిక్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని.. విద్యారంగం పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని కోరారు. నిధులు ఇవ్వకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బందిస్తామని అదేవిధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని సంతోష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కుంటి వేణు, శ్రీనివాస్, జిల్లా నాయకులు %ఎ% సురేష్, %వా% మనోజ్,%వీ% సంపత్,%ఎ% అఖిల్, %ఖ% వినయ్, %ఎ% నరేష్, %భూ% సాయి కాంత్, %వీ% గణేష్, %జష్ట్ర% సాయి చంద్, %ఖ% చరణ్, %భూ% బన్నీ, %వా% శ్రావణ్, లతోపాటు 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం: ధూళిపాళ్ల.




పొన్నూరు అక్టోబర్ 23. జనం రిపోర్టర్: తెనాలి బాలిక మృతి ఘటన సందర్భంగా గుంటూరులో మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం గా ఉన్నాయని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రమ్య, ఆరుద్ర హత్యలు సందర్భంగా పర్యటనకు వచ్చిన లోకేష్, మాపై గతంలో కేసులు పెట్టారని మేము బాధితులను పరామర్శించడానికి వెళితే వాళ్ల కార్యకర్తలను పంపించి ఆందోళన చేయించారని ఎన్డీయే ప్రభుత్వంలో పోలీస్ ప్యారేడ్ గ్రౌండ్ లో జగన్ హెలికాప్టర్ లో దిగారు. గత ప్రభుత్వంలో హత్యలు, అత్యాచారాలు చేసిన వ్యక్తులను కాపాడిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. తాడేపల్లి జగన్ ప్యాలెస్ దగ్గర జరిగిన ఘటనలో వేణుగోపాల్ రెడ్డిని జగన్ కాపాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాలంటీర్లు వంటరి మహిళలపై అఘాయిత్యాలు చేస్తే జగన్ పట్టించుకోన్నాడా...? అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్న టైంలో జరిగిన ఘటనల్లో బాధితులను జగన్ ఎందుకు పరామర్శించ లేదని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు అన్నీ జగన్ వారసత్వం గా వస్తున్నాయన్నారు. అలాంటి ఘటనలను రూపు మాపటానికి ఎన్డీఏ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా హత్యలు, హత్యా చారాలు జరిగాయి. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. అధికారంకోల్పోయినప్పటి నుండి జగన్ లో అసంతృప్తి పెరిగిందని సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టసుఖాలను తెలుసుకోని ఈ రోజు లోకేష్ మంత్రి గా ఉన్నారు.అలాంటి లోకేష్ పై జగన్ చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. నేడు రాష్ట్రంలో జగన్ తిరుగుతున్నంత స్వేచ్ఛగా జగన్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతల పరిస్థితి లేదన్నారు.జగన్ అరాచకాలకి సపోర్ట్ చేసిన అధికారులు ఈ రోజు కేసులు చుట్టూ తిరుగుతున్నారు. ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజు లాంటి వ్యక్తిని సీఐడీ కార్యాలయం వేదికగా కోట్టారు. జగన్ ఈ రోజు రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతున్నావు అంటే అది చంద్రబాబు ప్రభుత్వం. నువ్వు పెంచి పోషించిన అసాంఘిక కార్యకలాపాలు, వ్యక్తులు, గంజాయి వల్లా సమాజంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి అన్నారు.బాధిత మహిళపై జరిగిన దాడి విషయంలో చెప్పకూడని అంశాలు మీడియా ముందుకు వచ్చి జగన్ మాట్లాడారు.ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ని గౌరవించడం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తప్పా...? అన్నారు. గతంలో జగన్ నమ్మి కోంత మంది కేసుల్లో ఇరుక్కున్నారు.. ఇప్పుడు ఉన్నవారు సైతం కేసుల్లో ఇరుక్కోనక తిప్పదూ. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో దిశా యాప్ పనితీరు శూన్యం. దిశా పేరుపై జగన్ డబ్బులు దోచుకున్నారు. దిశా యాప్ ని బలవంతంగా ఫోన్లో డౌన్లోడ్ చేయించారు. దిశా యాప్ ఉంటే ఎందుకు గత ప్రభుత్వంలో మహిళలపై దాడులు ఎందుకు జరిగాయని జగన్ పై ధూళిపాడు నిప్పులు చెరిగారు.

## హైదరాబాద్ లో సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు

రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 23. సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో.. హైదరాబాద్లో అక్టోబర్ 23 నుంచి 26 వరకుశిక్షణ తరగతులు బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ప్రారంభోపన్యాసం ఇవ్వగా, నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కూసన వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రారెడ్డి, భాజీసైదా, కె.మల్లికార్జున్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఇట్టి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా వారి మైనింగ్ డివిజన్ కు సంబంధించిన విధివిధానాలు, సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం తో ఎలా వ్యవహరించాలో తదితర అంశాల పై నాయకులకు తర్ఫీదు నిస్తారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కు చెందిన లెక్చరర్ లు పాల్గొన్నారు.




## కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచేందుకు యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి.

రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 23. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పై, యాజమాన్యం తొందరగా నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఆర్జీ వన్ బ్రాంచి అద్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ సెక్టార్ వన్ పరిధిలోని ఇ, ఎఫ్ జోన్ లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ను కలిసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా ఐదు వేల రూపాయలు ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని, పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు సుధాకర్ రెడ్డి, మంగ , సుజాత , సుశీల, మదు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థినులు



నందలూరు, అక్టోబర్ 23, జనం రిపోర్టర్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగినటువంటి ఆటల పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలు తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపల్ నాగేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ అండర్ 19 విభాగంలో జరిగినటువంటి రెండు వందల మీటర్ల పరుగు పందెంలో పి. వర్షిత, 1500 మీటర్లు పరుగు పందెంలో హేమలత, ఫోర్ కె పరుగుపందెంలో కే. ఆశ, డిస్క్ త్రో లో ఎస్. నిత్య, జావెలిన్ త్రో లో ఎం. యోగి ప్రభ, షాట్ పుట్ లో ఎస్. నిత్య, ఖోఖో లో పి. సాయి హారిక, ఎస్. నిత్య, పి. వర్షిత, కే. ఆశ, పి. వనిత, క్రికెట్ లో సి. హేమలత, చెస్ లో ఎస్. పవిత్ర,తనుజ, హ్యాండ్ బాల్ లో కే. ప్రతిభ, ఎస్. నిత్య, త్రో బాల్ లో కే. ప్రతిభ, టెన్నికాయిట్ లో బి. గ్రీష్మ, జి. మాధురి, వాలీబాల్ లో టీ. తేజ, అండర్ 17 విభాగంలో కబడ్డీ లో ఎం. అమృత, క్యారమ్స్ లో సి. రేఖ, క్రికెట్ లో వి. భవ్య శ్రీ, అండర్ 14 విభాగంలో కబడ్డీ లో వై. సంజన, క్యారమ్స్ లో ఎల్. దివ్యశ్రీ లు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం వ్యాయామ ఉపాధ్యాయురాలు సునీత కృషి ఫలితమే అని ప్రిన్సిపల్ నాగేశ్వరి కొనియాడారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరచాలని అన్నారు. అలాగే సునీత రాష్ట్రస్థాయి కోచ్ గా ఎంపిక అయినందుకు ప్రిన్సిపల్ నాగేశ్వరి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఉపాధ్యాయినీలు పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీలు అభినందనలు తెలియజేశారు.

# వ్యాయామ ఉపాధ్యాయురాలు కు ఘన సన్మానం

నందలూరు, అక్టోబరు 23, జనం రిపోర్టర్ మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయురాలు నల్లబోయిన గౌరీ బుధవారం ఘన సన్మానాన్ని అందుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్. జి. ఎఫ్. )లో భాగంగా ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో నాగిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఇందుకై విశేషంగా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీని అభినందిస్తూ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కడప జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి షాట్ పుట్ పోటీల్లో అండర్ 14 విభాగంలో ఎనిమిదవ తరగతి విద్యార్థి సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీ, యోగా పోటీల్లో ఏడవ తరగతికి చెందిన సూరేపల్లి ప్రణీత్, కబడ్డీ పోటీల్లో సంజాపురి హర్షవర్ధన్, సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, గంగనపల్లి వెంకటరమణ, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, రవి శంకర్ రెడ్డి, విజయ కుమారి, తులసి స్వర్ణలత, జ్యోతి ప్రియా, ఎం.వి రమణమ్మ, మస్తాన్, రమణమ్మ, గొంటుముక్కుల వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, జీ.వి. ప్రసాద్ రావు, పాలేటి సుబ్బరాయుడు, ప్రమీల రాహేల్, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొని వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీని, విద్యార్థులను ప్రశంసించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఉచిత రీతిన వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీకి ధన్యవాదాలు తెలియజేశారు.



# కార్ల ఎగుమతుల్లో భారత్ టాప్..



సెప్టెంబరులో ఫోర్డ్ మోటార్ కంపెనీ తన చెన్నై ప్లాంట్‌ను తిరిగి తెరుస్తామని ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఫోర్డ్ మోటర్స్ 2021లో భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. అమెరికన్ ఆటోమేకర్ అయిన ఫోర్డ్ తన తదుపరి ప్లాన్‌ల వివరాలను వెల్లడించనప్పటికీ అంతర్గత దహన ఇంజిన్, ఎలక్ట్రిక్ ఆప్షన్‌లలో లైట్ కమర్షియల్ వెహికల్, పిక్-అప్ విభాగాలలో కార్ల తయారీ చేపట్టనుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

ముఖ్యంగా ఇతర కార్ల తయారీ కంపెనీలతో జతకట్టి కార్లను తయారు చేసే అవకాశం ఉందని మరికొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. ఫోర్డ్ రీ ఎంట్రీ ప్రకటనతో విదేశీ కార్ల తయారీదారులకు ఎగుమతి కేంద్రంగా భారతదేశం ఆవిర్భవించడంపై దృష్టి సారించింది. 1981లో భారత మార్కెట్‌లోకి ప్రవేశించిన మారుతీ సుజుకీ అయినా లేదా 2017లో భారతదేశంలోకి ప్రవేశించిన కియా మోటార్స్ అయినా ఎగుమతులు వారి వ్యూహాలు, ఆదాయాలలో మరింత ముఖ్యమైన భాగంగా మారుతున్నాయి. భారతీయ ఎగుమతులు సంప్రదాయబద్ధంగా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని మార్కెట్‌లకు పంపుతున్నాయి. ముఖ్యంగా కార్ల తయారీలో వచ్చిన మార్పులు అభివృద్ధి చెందిన మార్కెట్లకు భారతీయ ఉత్పత్తులు సరిపోవు అనే వారికి చెంప పెట్టు అని భారత ఆటోమొబైల్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 2024లో భారతదేశం నుంచి ఎగుమతి చేసిన కార్ల సంఖ్య సుమారు 6.7 లక్షల యూనిట్లు అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఎగుమతుల మొత్తం అమ్మకాల శాతంగా 15 నుంచి 16 శాతానికి పెరిగాయి. అంతకుముందు 50 నుంచి 60 శాతం కంటే ఎక్కువ ఎగుమతులు హ్యాచ్‌బ్యాక్‌లను కలిగి ఉండేవి. అయితే అందులో 20 శాతం ఎస్‌యూవీలు ఉండగా, ప్రస్తుతం ఎస్‌యూవీలు దాదాపు 40 శాతం ఎగుమతులను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా భారత కంపెనీ అయిన మారుతీ సుజుకి భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల ఎగుమతిదారుగా ఉంది. 1987-88 నుంచి ఈ కంపెనీ యూరప్‌కు వాహనాలను ఎగుమతి చేస్తోంది. అయితే మారుతీ సుజుకీ ఎగుమతి చేసే యూనిట్లు పరిమిత సంఖ్యలో ఉండడంతో ప్రపంచస్థాయిలో పోటీపడలేకపోయింది.

# రూ.9 లక్షల కోట్లు హాంఫట్



అమ్మకాల వెల్లువతో దలాల్ స్ట్రీట్ మరోమారు కుప్పకూలింది. మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్, ఎన్ఎస్ఇ నిఫ్టీలు ఒక్క శాతం పైగా విలువ కోల్పోయాయి. ఉదయం లాభాల్లోనే ప్రారంభమైన సూచీలు.. కాసేపట్లోనే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.9 లక్షల కోట్లు పైనా ఆవిరయ్యింది. ఇంట్రాడేలో 1000 పాయింట్లు పతనమై సెన్సెక్స్ తుదకు 931 పాయింట్లు క్షీణించి 80,221కి పరిమితమయ్యింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 24,472 వద్ద ముగిసింది. నిఫ్టీ50లో 47 స్టాక్స్ కూడా పతనాన్ని చవి చూడగా.. అన్ని రంగాలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.9.34 లక్షల కోట్లు ఆవిరై రూ.444.31 లక్షల కోట్లుగా నమోదయ్యింది. సెన్సెక్స్30లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, లార్సెన్ అండ్ టర్బో, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. బిఎస్ఇలో 3428 స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. కేవలం 559 స్టాక్స్ మాత్రమే రాణించాయి. మరో 71 షేర్లు యధాతథంగా ముగిశాయి. స్మాల్ క్యాప్ 3.81 శాతం, మిడ్ క్యాప్ 2.52 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో పిఎస్‌యు, రియాల్టీ రంగాలు 4.2 శాతం, 3.3 శాతం చొప్పున క్షీణించాయి. ఆటో రంగాలు, మీడియా, కన్స్యూమర్ డ్యూరేబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు 2 శాతం పైగా నష్టపోయాయి. దేశంలోనే రెండో అతిపెద్ద కార్ల కంపెనీ హ్యుందారు మోటార్ ఇండియా (హెచ్‌ఎంఐఎల్) స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ తొలిరోజే ఇన్వెస్టర్లను నిరాశకు గురి చేసింది. ఇష్యూ ధరతో పోల్చితే 7 శాతం పతనమయ్యింది. రూ.27,870 కోట్ల నిధుల సమీకరణతో దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన ఈ కంపెనీ షేర్లు మంగళవారం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

# మార్కెట్‌లో మరో మడత ఫోన్

ప్రస్తుతం పోర్టబుల్ (మడత పెట్టుకునే) ఫోన్లకు ఆదరణ పెరుగుతోంది. పలు ప్రముఖ బ్రాండ్లు వీటిని మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్ఫినిక్స్ కంపెనీ క్షూడా జీరో ఫ్లిప్ పేరుతో పోర్టబుల్ ఫోన్ ను ఆవిష్కరించింది. చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ ఇన్ఫినిక్స్ కు మన దేశంలో ఆదరణ ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విడుదలైన ఫోన్ల అమ్మకాలు జోరుగా సాగుతాయి.



ఈ నేపథ్యంలో ఆ కంపెనీ తొలి ఫోర్టబుల్ ఫోన్ ను జీరోఫ్లిప్ పేరుతో దేశ మార్కెట్ లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.49,999గా నిర్ణయించారు.

అక్టోబర్ 22వ తేదీ మధ్యాహ్నం నుంచి ఫ్లిప్ కార్డు లో అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఫోన్ లాంచ్ సందర్భంగా కంపెనీ కొన్ని బ్యాంకు ఆఫర్లను ప్రకటించింది. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డు హోల్డర్లు రూ.3250 వరకూ తగ్గింపును పొందవచ్చు. ఇన్ఫినిక్స్ జీరో ఫ్లిప్ పోర్టబుల్ ఫోన్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అతిపెద్ద కవర్ డిస్ ప్లే, 4720 ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ. 8 జీబీ ర్యామ్, 256 స్టోరేజీ, మీడియా టెక్ డైమెన్సిటీ 8020 చిప్ సెట్ ను ఏర్పాటు చేశారు. అలాగే 6.9 అంగుళాల హెచ్ డీ అమోలెడ్ స్క్రీన్, 3.64 అంగుళాల అమోలెడ్ కవర్ డిస్ ప్లేతో డ్యూయల్ డిస్ ప్లే సెటప్ ఆకట్టుకుంది. 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేటుతో విజువల్స్ చాలా చక్కగా కనిపిస్తాయి. జీరోఫ్లిప్ ఫోన్ కేవలం 7.64 ఎంఎం మందం, 195 గ్రాముల బరువు ఉంటుంది. దీనిలో ప్రత్యేక మైన హూపర్ మోడ్ ను తీసుకువచ్చారు. రాక్ బ్లాక్, బ్లొసమ్ గ్రో రంగులలో అందుబాటులో ఉంది. 70 డబ్ల్యూ చార్జర్ తో బ్యాటరీని కేవలం 17 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. కెమెరా విషయంలో అదరహో అనిపించేలా తీర్చిదిద్దారు.

# ఏథర్ నుంచి అదిరే సర్వీసు ప్లాన్లు..

ప్రముఖ ఈవీల తయారు దారు ఏథర్ ఎనర్జీ కూడా తన టూ వీలర్ల కోసం కొత్త సర్వీసు ప్యాకేజీని తీసుకువచ్చింది. వీటి ద్వారా కస్టమర్లకు అనేక సేవలు అందించనుంది. ఏథర్ ఎనర్జీ తీసుకువచ్చిన కొత్త సర్వీస్ కేర్ ప్యాకేజీలు ఆకట్టుకుంటున్నాయి. వీటి ద్వారా విడి భాగాల రీప్లేస్ మెంట్ పై డిస్కౌంట్లు లభిస్తాయి. అలాగే వివిధ పాలిషింగ్, సర్వీసింగ్ సేవలు అందుతాయి. మూడేళ్ల వారంటీ పూర్తవుతున్న ఖాతాదారుల కోసం వీటిని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏథర్ కేర్, ఏథర్ కేర్ ప్లస్, ఏథర్ కేర్ ప్లస్ పేరుతో



మూడు రకాల ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్లాన్ తో తెలిపిన కాల పరిమితి, ఇతర నిబంధనల ప్రకారం ఖాతాదారులందరికీ ఉచితంగా, తగ్గింపు ధరలతో సేవలు అందజేస్తారు.కొత్తగా వచ్చిన సర్వీసు ప్లాన్లు ఏథర్ ఖాతాదారులందరికీ అందుబాటులో ఉంటాయి. ఒక ఏడాది కాల పరిమితి లేదా పదివేల కిలోమీటర్లలో ఏది ముందుగా వస్తే అప్పటి వరకూ అమల్లో ఉంటాయి. ఏథర్ కేర్ సర్వీస్ ప్లాన్ రూ.1350, ఏథర్ కేర్ ప్లస్ రూ.1630, ఏథర్ కేర్ మ్యాక్స్ రూ.2400కు అందుబాటులో ఉన్నాయి. ఏథర్ కేర్ ప్లాన్ ద్వారా ఖాతాదారులకు రెండు ఉచిత పిరియాడిక్ వెహికల్ సర్వీసులు అందిస్తారు. వేర్ అండ్ టియర్ పార్టులపై ఏడాదికి ఒకసారి పది శాతం తగ్గింపు లభిస్తుంది. అలాగే వీటిని బిగించడానికి లేబర్ చార్జీలపై పది శాతం తగ్గింపు అందిస్తారు. ఏథర్ కేర్ ప్లస్ ప్లాన్ లో భాగంగా వేర్ అండ్ టియర్ పార్టులపై ఏడాదికి రెండుసార్లు పదిశాతం తగ్గింపు లభిస్తుంది.

వాహనానికి ఒకసారి పాలిషింగ్, ఒకసారి వాష్ సెషన్ ను ఉచితంగా అందిస్తారు. వేర్ అండ్ టియర్ పార్టులను బిగించేందుకు కార్మికుల చార్జీలపై ఏడాది రెండుసార్లు తగ్గింపు లభిస్తుంది. అలాగే రెండు ఉచిత పిరియాడిక్ వాహన సేవలు అందుతాయి.

# వాట్సాప్‌లో అద్భుతమైన ఫీచర్లు..

ప్రస్తుతం వాట్సాప్‌ను ఒకటికి మంచి డివైజ్‌లలో యూజ్ చేస్తున్న వారి సంఖ్య పెరిగింది. ఫోన్‌ను ప్రైమరీ డివైజ్‌గా ఉపయోగిస్తూ.. ల్యాప్‌ట్యాబ్ వంటి వాటిని సెకండరీ డివైజ్‌లుగా ఉపయోగిస్తున్నారు.అయితే ఇందులో చాలా మంది ఓ సమస్య ఎదుర్కొంటుంటారు. సాధారణంగా వాట్సప్‌లోని చాట్‌లు పేరుతో కనిపించాలంటే ప్రైమరీ డివైజ్‌లోనే కాంటాక్ట్‌ని సేవ్ చేయాల్సి ఉంటుంది. లింక్డ్ డివైజెస్‌లో సేవ్ చేసే సదుపాయం ఉండేది కాదు. ఇప్పుడీ సమస్యకు చెక్ పెట్టేందుకే వాట్సాప్ కొత్త ఫీచర్ తీసుకొస్తోంది.ఇందులో భాగంగానే కాంటాక్ట్ని సేవ్ చేసేలా సరికొత్త ఫీచరను తీసుకొచ్చేందుకు వాట్సాప్ సన్నాహాలు చేస్తోంది. ఇకపై కాంటాక్ట్‌ని సేవ్ చేసుకునేలా అవకాశాన్ని



తీసుకొస్తున్నారు. కాంటాక్ట్ సేవ్ చేసే సమయంలో వాట్సాప్ యాడ్ చేయాలా.? మొబైల్‌లోనూ యాడ్ చేయాలా.? అనే ఆప్షన్స్ కనిపిస్తాయి. ఈ ఆప్షన్స్‌లో మీకు నచ్చిన దానిని సెలక్ట్ చేసుకొని నెంబర్ సేవ్ చేసుకోవచచు. దీంతో ఫోన్ పోయినా, మొబైల్ మార్చినా వాట్సాప్‌లో సేవ్ అయిన నెంబర్స్ అలాగే ఉంటాయి. దీంతో ప్రత్యేకంగా మళ్లీ నెంబర్స్ సేవ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇక వాట్సాప్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ పర్సనల్ అసిస్టెంట్‌కు కొత్తగా చాట్ మెమొరీ ఫీచర్‌ను యాడ్ చేయనున్నారు. దీంతో మీకు సంబంధించిన విషయాలను అది సేవ్ చేసుకొని మీకు సంబంధించిన వివరాలన అందిస్తాయి ప్రస్తుతం ఈ ఫీచర్‌పై పనిచేస్తున్నారు.

# బీఎస్‌ఎన్ఎల్ లోగో మారింది..

భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఇప్పుడు మరింత పాపుల్ అవుతోంది. గతంలో వెలుగు వెలిగి ఒక్కసారిగా పడిపోయిన బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు ఒక్కసారిగా లేచింది. కారణంగా ప్రైవేట్ టెలికాం సంస్థలు అయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల టారిఫ్ ప్లాన్స్ పెంచడమే. ఈ సంస్థలు రీఛార్జ్ ధరలు పెంచినా.. బీఎస్ఎన్ఎల్ మాత్రం ఎలాంటి ధరలు పెంచలేదు. దీంతో చాలా మంది వినియోగదారులు తమ నంబర్లను బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ పెట్టుకుంటున్నారు. దేశంలో సొంత టెక్నాలజీతో 4జీ సేవలు అందుంబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అంతేకాదు 5జీని కూడా వచ్చే ఏడాదిలో దేశ వ్యాప్తంగా అమలు అయ్యేలా పనులు కూడా శర వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ సంస్థ లోగోలో మార్పులు చేసింది. కొత్తగా 5జీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కంపెనీ లోగోలో రంగుల్లో మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన సర్కిల్స్‌లో 4 సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 4జీ సేవలను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. లోగోలో కాషాయం, తెలుపు, గ్రీన్ కలర్స్‌తో లోగోను రూపొందించింది.గతంలో రెడ్, బ్లూ, యాష్ కలర్స్‌తో లోగో ఉండగా, ఇప్పుడు ఆ లోగోలో మార్పులు చేసింది. అంతేకాకుండా వినియోగదారులకు మరింత తగ్గరయ్యేలా చౌకైన రీఛార్జ్ ధరలను ప్రకటిస్తూ, కొత్త ఫీచర్‌ను కూడా తీసుకువచ్చింది. వినియోగదారులకు ఇబ్బందికరంగా మారిన స్పామ్ మెసేజ్‌లతో పాటు స్కామ్ కాల్స్‌ను ఆటోమేటిక్‌గా ఫిల్టర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది బీఎస్ఎన్ఎల్.

# ఈ ఏడాది స్థిరంగా భారత ఆర్థిక వృద్ధి..




కరోనా శకం ముగిసింది.. భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది.. ఈ క్రమంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి భారత వృద్ధి కీలక ప్రకటన చేసింది.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను 7 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తూ ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) కీలక ప్రకటనచేసింది.. బలమైన ప్రభుత్వ వ్యయం - అధిక ఉత్పాదక పెట్టుబడులతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరింత పుంజుకుంటుందని తెలిపింది. కరోనా కారణంగా ఏర్పడిన డిమాండ్ తగ్గిందని, ఆర్థికవ్యవస్థ తిరిగి కొవిడ్‌కు మునుపటి సామర్థ్యాన్ని పొందడంతో జూలైలో అంచనా వేసిన వృద్ధినే కొనసాగిస్తున్నట్టు వెల్లడించింది.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత వృద్ధి రేటు 7 శాతంగా ఉండొచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాలకుముందు వాల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ (డబ్ల్యుఇఒ) రిపోర్ట్ విడుదల చేసింది. భారత్ ఈ ఏడాది ( 2024-25) ఆర్థిక వృద్ధి 7 శాతంగా.. వచ్చే 2025-26లో 6.5 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. ఈ సందర్భంగా 2023-24లో భారత్ 8.2 శాతం వృద్ధిని సాధించిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రపంచ వృద్ధి రేటును 2024, 2025 లోనూ 3.2 శాతంగా అంచనా వేసింది. కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య సరకుల ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణంపై ప్రభావం కనిపిస్తోందని.. దీనివల్ల వృద్ధి గణనీయమైన సవాళ్ల ఎదురవుతాయని తెలిపింది. వస్తువుల ఉత్పత్తి, రవాణాకు అంతరాయాలు- ముఖ్యంగా చమురు-సంఘర్షణలు, పౌర అశాంతి, విపరీతమైన వాతావరణ సంఘటనలు.. మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా ఉద్రిక్తతలు దీనిపై ప్రభావం చూపుతాయని తెలిపింది.

# వక్ఫ్ బిల్లుపై వాగ్వాదం



న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమావేశంలో వాగ్వాదం చోటు చేసుకుంది. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ అనుచిత ప్రవర్తనకు పాల్పడటంతో ఆయనను కమిటీ నుంచి ఒక రోజు సస్పెండ్ చేశారు. వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై బీజేపీ నేత జగదాంబిక పాల్ అధ్యక్షతన మంగళవారం నాడు పార్లమెంట్ అనెక్స్ బిల్డింగ్‌లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమావేశమైంది. ఒడిశా-కటక్‌కు చెందిన జస్టిస్ ఇన్ రియాలిటీ, పంచశాఖ ప్రచార్ ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించేందుకు కమిటీ ఈ సమావేశం ఏర్పాటు చేసింది. పలువురు రిటైర్డ్ న్యాయమూర్తులు, లాయర్లు తమ అభిప్రాయాలు చెబుతుండగా, బిల్లుకు సంబంధించి మీరు ఏం చెప్పదలుచుకున్నారని టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు నిలదీశారు. కళ్యాణ్ బెనర్జీ అభ్యర్థనను జేపీసీ చైర్మెన్, బీజేపీ లోక్‌సభ ఎంపీ జగదాంబిక పాల్ తిరస్కరించారు. ఆయన మాత్రం తనను మాట్లాడేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. దీనిపై బీజేపీ నేత అభిజిత్ గంగోపాధ్యాయ అభ్యంతరం వ్యక్తం చేశారు. బెనర్జీ పదే పదే మాట్లాడాలని డిమాండ్ చేయడంపై బీజేపీకి చెందిన అభిజిత్ గంగోపాధ్యారు ప్రశ్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. గంగోపాధ్యాయ, బెనర్జీ ఇద్దరూ ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకున్నారు. దీంతో బెనర్జీ కోపంతో అక్కడున్న గ్లాస్ వాటర్ బాటిల్‌ను విసిరేశారు. దీంతో ఆయన బొటనవేలు, చూపుడువేలుకు గాయమైంది. వెంటనే కళ్యాణ్ బెనర్జీని ప్రథమ చికిత్స కోసం ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ, ఆప్ నేత సంజరు సింగ్ బయటకు తీసుకువచ్చారు. దీంతో సమావేశం కాసేపు వాయిదా పడింది. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ప్రతిపాదన పెట్టగా, తొమ్మిది మంది సభ్యులు ప్రతిపాదనకు అనుకూలంగా ఓటు వేశారు. మరో ఎనిమిది మంది ప్రతిపాదనను వ్యతిరేకించారు. గంగోపాధ్యాయతో సహా కొంతమంది బీజేపీ ఎంపీలు బెనర్జీని జేపీసీ నుంచి పూర్తిగా సస్పెండ్ చేయాలని కోరినట్టు తెలిసింది. అయితే ఆయనపై ఒక్కరోజు సస్పెండ్ వేటు వేశారు. పగిలిన అద్దాన్ని విసిరే ప్రయత్నంలో తన చేయి కోసుకుందని బెనర్జీ పేర్కొనగా, చైర్మెన్ వైపు గాజు గ్లాస్‌ను విసిరినట్టు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే వక్ఫ్ సవరణ బిల్లును అధికార పార్టీ తీసుకువచ్చినట్టు ఆయన ఆరోపించారు.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తత



బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్‌లో మళ్లీ నిరసనలు హోరెత్తాయి. ఆందోళనకారులు అధ్యక్ష భవనాన్ని ముట్టడించడంతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత నెలకొంది. అధ్యక్షుడు హసీనా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఢాకాలోని సెంట్రల్ షాహీద్ మినార్ వద్ద విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ వారు రాష్ట్రపతి రాజీనామాతో సహా తమ 5-అంశాలను డిమాండ్ చేశారు. 1972లో రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి.. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించాలి. అవామీ లీగ్ పార్టీకి చెందిన బంగ్లాదేశ్ ఛాత్ర లీగ్‌ను నిషేధించాలి. హసీనా ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికలను చట్టవిరుద్ధమని ప్రకటించాలి. దీంతోపాటు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి. జులై-ఆగస్టుల్లో జరిగిన నిరసనల స్ఫూర్తికి అనుగుణంగా గత ప్రభుత్వ ఛాయలు లేకుండా బంగ్లాదేశ్‌ను రిపబ్లిక్‌గా ప్రకటించాలి' అని డిమాండ్ చేశారు. ఆందోళనకారులు నిన్న రాత్రి బంగా భబన్ వైపు కవాతు చేయగా, సైన్యం వారిని బారికేడ్లతో అడ్డగించింది. రాష్ట్రపతి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ ప్యాలెస్ బయట ఆందోళనకారులు నినదించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోటా విధానాన్ని రద్దు చేయాలంటూ జూలైలో బంగ్లాదేశ్‌లోని విద్యార్థులు చేపట్టిన నిరసనలు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలుగా హింసాత్మకంగా మారాయి. నిరసనలు తీవ్రతరం కావడంతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొనడంతో షేక్ హసీనా (76) ఆగస్టు 5 న బంగ్లాదేశ్ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. అప్పటి నుండి ఆమె భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం స్థాపించబడింది. ఆగస్టు 8న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి అధిపతిగా యూనస్ ప్రమాణ స్వీకారం చేశారు.

వచ్చే ఏడాది అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని తాత్కాలిక ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది.

# వయనాడ్‌లో ప్రియాంక గాంధీ నామినేషన్



వయనాడ్ పార్లమెంట్ స్థానానికి ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి ఆమె భర్త రాబర్ట్ వాద్రా, పిల్లలు హాజరయ్యారు. అంతేకాకుండా ప్రియాంక వెంట ఆమె తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పలువురు అగ్రనేతలు కూడా హాజరయ్యారు. స్థానిక నేతల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు వయనాడ్ కల్పేటలో మెగా రోడ్‌షో నిర్వహించారు. కాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి గెలుపొందారు.. రెండు సీట్లలో గెలుపొందడంతో రాహుల్ వాయనాడ్ సీటును వదులుకున్నారు. వయనాడ్ సీటు ఖాళీ కావడంతో ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతోన్న విషయం తెలిసిందే.. రోడ్ షో అనంతరం ఓ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగిస్తూ.. తొలిసారిగా తన కోసం తాను ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిపారు. తన సోదరుడు రాహుల్ గాంధీ విద్వేషానికి వ్యతిరేకంగా ప్రయాణించాడని.. వాయనాడ్ అభ్యర్థిగా తనకు మద్దతు ఇచ్చినందుకు యూడీఎఫ్, కాంగ్రెస్ నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రతి సందర్భంలోనూ తాను వాయనాడ్‌కు అండగా ఉంటానన్నారు. ఈ సరి కొత్త ప్రయాణంలో ప్రజలే తనకు మార్గదర్శకమన్నారు. తనకు 17 సంవత్సరాల వయస్సు నుంచి.. దాదాపు 35 సంవత్సరాలుగా వివిధ ఎన్నికల కోసం ప్రచారం చేస్తున్నానని.. ఇంతకాలం తన తల్లి, సోదరుడు, తన పార్టీ కార్యకర్తల కోసం ప్రచారం చేశానని.. ఇప్పుడు స్వయంగా ప్రచారం చేసుకోవడం ఇదే తొలిసారంటూ ప్రియాంక పేర్కొన్నారు. అవకాశం ఇస్తే వయనాడ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తానని వివరించారు. వయనాడ్‌ను నిలుపుకోవడం, కేరళ అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ పావులుకదుపుతోంది..

దీనికోసం కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వయనాడ్‌లో మెగా షో నిర్వహించింది.. అగ్రనేతలంతా ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.. వయనాడ్‌ను తిరిగి నిలబెట్టుకోవడం.. త్వరలో జరగబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేతలంతా రంగంలోకి దిగారు.. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టుగా ఇటు వయనాడ్‌ను.. అటు కేరళను తన ఖాతాలో వేసుకోవడానికి పావులు కదుపుతోంది.

# పాలస్తీనాకు సంఘీభావంగా భారీ ప్రదర్శన




బ్రస్సెల్స్ : గతేడాది కాలంగా బెల్జియంలో పాలస్తీనా సంఘీభావ ఉద్యమం గణనీయమైన రీతిలో వూపందుకుంది. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా ఒప్పందం కుదిరేలా చూడాలని, ఇజ్రాయిల్‌పై ఆర్థిక ఆంక్షలు విధించాలనిదేశవ్యాప్తంగా కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఏడాది నుండి సాగుతున్న ఈ ఉద్యమాలకు పరాకాష్టగా ఆదివారం దేశ రాజధానిబ్రస్సెల్స్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. దాదాపు 70వేల మంది బ్రస్సెల్స్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. గాజాలో ఇజ్రాయిల్ నరమేధాన్ని ఆపేందుకుతక్షణమే కార్యాచరణకుదిగాలనివారు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌తో బెల్జియం సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని కోరారు. "నిరాశా నిస్పృహలకు తావు లేదు, కేవలం ఆశాభావంతోనే కృతనిశ్చయంతోనే ఈ పోరాటం" అని గ్లోబలైజ్ సాలిడారిటీ సంస్థకు చెందిన జాన్సర్ తేన్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకుజరిగిన నిరసనల్లో ఈ ర్యాలీనే అతిపెద్దదని అంతర్జాతీయ ఆరోగ్య సంఘీభావ సంస్థ అయిన వివా సాలూద్‌కి చెందిన మాటిల్డ్ డే కూమన్ వ్యాఖ్యానించారు. గాజాలో ఏం జరుగుతోందో, లెబనాన్‌లో ఎలా వుందో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకునేవరకు తమ పోరాటాన్ని విరమించేది లేదనివారు స్పష్టం చేశారు. ఏడాది తర్వాత కూడా ఇంత పెద్ద ఎత్తున ప్రజా సమీకరణ చోటుచేసుకోవడంపై స్పందిస్తూ, గాజాలోనిఊచకోత పట్ల ప్రజలు ఎంతలా ఆందోళన చెందుతున్నారో తెలుస్తోందని పలువురు ప్రదర్శకులు పేర్కొన్నారు. గత అక్టోబరు నాటి సంఘటనలతో నిమిత్తం లేకుండా కార్యకర్తలు పాలస్తీనా ఉద్యమానికి బలమైన సంఘీభావం నిర్మించుకుంటూ వస్తున్నారు. అదే క్రమంగా బలమైన ప్రజా సమీకరణ శక్తిగా మారింది. బ్రస్సెల్స్‌లో ఇప్పటికే ఆరు సార్లు జాతీయ స్థాయిలో ప్రదర్శనలు జరిగాయి. బెల్జియం వర్కర్స్ పార్టీ (పిటిబి)తో సహా విస్తృత వర్గాల నుండి ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గన్నారు. ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గన్నారు. పాలస్తీనా ఆరోగ్య వ్యవస్థను విధ్వంసం చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా కోరుతున్నారు.

# ఎన్నికల వేళ బీజేపీకి షాక్..



మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, అన్ని పార్టీలు విజయమే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఎన్నికల ముందు పార్టీలు మారే గేమ్ కూడా సాగుతోంది. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీ నారాయణ్ రాణే కుమారుడు నీలేష్ రాణే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే పార్టీలో చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. భారతీయ జనతా పార్టీ ఎంపీ నారాయణ్ రాణే కుమారుడు నీలేష్ రాణే మంగళవారం (అక్టోబర్ 22) తాను ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరి కుడాల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. అధికార మహాయుతి కూటమిలో సీట్ల షేరింగ్ ఫార్ములా ప్రకారం కుడాల్ నియోజకవర్గం శివసేనకు కేటాయించారు. అందుకే నీలేష్ బీజేపీ నుంచి శివసేనలోకి మారుతున్నాడని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శివసేనకి చెందిన వైభవ్ నాయక్ కుడాల్ నుండి ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అతను నీలేష్ రాణేకు ప్రత్యర్థిగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఇద్దరు తలపడ్డారు. అయితే కుడాల్ అసెంబ్లీ నియోజకవర్గం నారాయణ్ రాణే ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ పరిధిలోకి వస్తుండటం విశేషం. రత్నగిరి-సింధుదుర్గ్‌లో భాగం. సమీపంలోని కంకావలి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీలో ఉన్న నీలేష్ తమ్ముడు నితీష్ రాణే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సింధుదుర్గ్ జిల్లాలోని కంకావలి స్థానం నుండి బీజేపీ తన అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కొంకణ్ ప్రముఖ నాయకుడు నారాయణ్ రాణే కుమారుడు నితీష్ రాణేను తిరిగి అభ్యర్థిగా చేసింది. నీలేష్ రాణే గతంలో కాంగ్రెస్‌లో ఉన్నారు. 2009 నుంచి 2014 వరకు రత్నగిరి-సింధుదుర్గ్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీజేపీలో చేరిన ఆయన 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్, మంత్రి గిరీష్ మహాజన్, సుధీర్ ముంగంటివార్, చంద్రకాంత్ పాటిల్ వంటి ప్రముఖులు ఉన్న 99 మంది అభ్యర్థుల తొలి జాబితాలో బీజేపీ 71 మంది ఎమ్మెల్యేల పేర్లను ప్రకటించింది.

# ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలి



ఉక్రెయిన్‌లో శాంతిని కోరుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు అన్ని రకాలుగా అవసరమైన సాయమందించడానికి భారత్ సంసిద్ధంగా వుందని ఆయన తెలిపారు. 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు కజన్‌కు వచ్చిన మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంగళవారం భేటీ అయ్యారు. తమ మధ్య దృఢమైన స్నేహబంధం వుందని పేర్కొన్నారు. పుతిన్‌తో అర్థవంతమైన, అద్భుతమైన సమావేశాన్ని జరిపినట్లు మోడీ తెలిపారు. భారత్, రష్యా సంబంధాలకు లోతైన మూలాలున్నాయన్నారు. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చలు జరిగినట్లు మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. బ్రిక్స్ సదస్సుకు భారత్ చాలా ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాల అధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక సమావేశాలు జరిపే అవకాశం వుందని, పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరపడం కోసం ఎదురుచూస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు రష్యాకు బయలుదేరడానికి ముందుగా మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బ్రిక్స్ సదస్సుకు విచ్చేసిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమయ్యారు. గత శతాబ్ద కాలంలో ఎన్నడూ చూడని మార్పులను నేటి ప్రపంచం చూస్తోందని, అంతర్జాతీయంగా పరిస్థితులు కల్లోలంగా వున్నాయని, ఒకదానితో ఒకటి ముడిపడి వున్నాయని జిన్‌పింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాలున్నాయని ప్రశంసించారు. ఇరు దేశాలు సమగ్ర వ్యూహాత్మక సమన్వయాన్ని, ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించుకుంటూనే వున్నాయన్నారు.

జిన్‌పింగ్‌ను తన ప్రియమిత్రుడుగా పుతిన్ అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరీకరణకు దోహదపడుతోందన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా కూడా పుతిన్‌తో భేటీ అయ్యారు. రష్యాను విలువైన మిత్రపక్షంగా భావిస్తున్నామని చెప్పారు. వర్ణవివక్షతపై పోరాట కాలం నుండి నేటి వరకు ఇరు దేశాల మధ్య స్నేహ బంధం అలాగే కొనసాగుతోందన్నారు.

# భవనం కుప్పకూలిన ఘటనలో ఐదుకు పెరిగిన మృతుల సంఖ్య

బెంగళూరు: బెంగళూరులోని హెన్నూరు సమీపంలోని బాబూసాపాళ్యం వద్ద నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య బుధవారం ఉదయం ఐదుకు పెరిగింది. మంగళవారం మధ్యాహ్నం 3.40 గంటల ప్రాంతంలో కుప్పకూలిన ఆరు అంతస్తుల భవనం శిథిలాల కింద ఇంకా ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13 మందిని రక్షించారు. భవన నిర్మాణ కార్మికులు ఎక్కువగా బీహార్‌కు చెందిన వారని, మరికొందరు ఉత్తర కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని ఈస్ట్ డివిజన్ ??డీసీపీ డి.దేవరాజ్ తెలిపారు. మంగళవారం రాత్రి చనిపోయినట్లు ప్రకటించబడిన కార్మికుడు బీహార్‌కు చెందిన అర్మాన్ (26) గా గుర్తించారు. ఇది దాదాపు 2400 చదరపు అడుగుల స్థలంలో నిర్మించిన భవనమని అధికారులు తెలిపారు. భవనంలోని కొన్ని అంతస్తులు చట్టవిరుద్ధమని, అనుమతి పొందలేదని, సబ్ స్టాండర్డ్ మెటీరియల్‌తో నిర్మిస్తున్నామని వారు పేర్కొన్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతులు బీహార్‌కు చెందినవారిలో ముగ్గురు అర్మాన్ (26), త్రిపాల్ (35), మహమ్మద్ సాహిల్ (19) గా, మరో ఇద్దరు సత్యరాజు (25), శంకర్‌గా గుర్తించారు.



# కర్తార్‌పూర్ యాత్రకు వెళ్లేందుకు మరో ఐదేళ్లు

కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌పై ఒప్పందం చెల్లుబాటును మరో ఐదేళ్లపాటు పొడిగించినట్లు భారత్, పాకిస్థాన్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశాయి. కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్ ద్వారా భారతదేశం నుంచి గురుద్వారా దర్బార్ సాహిబ్ కర్తార్‌పూర్, పాకిస్తాన్‌లోని నరోవాల్‌కు యాత్రికుల సందర్శనను సులభతరం చేయడానికి 24 అక్టోబర్ 2019న సంతకం చేసిన ఒప్పందం ఐదేళ్ల కాలానికి చెల్లుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఈ ఒప్పందం చెల్లుబాటును పొడిగించడం వల్ల భారతదేశం నుండి వచ్చే యాత్రికులు పాకిస్తాన్‌లోని పవిత్ర గురుద్వారాను సందర్శించడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవు.

ప్రతి యాత్రికుడికి ఒక్కో సందర్శనకు పాకిస్తాన్ విధించే %ఖూణ% 20 సర్వీస్ ఛార్జీని తొలగించడంపై యాత్రికుల నిరంతర అభ్యర్థనల దృష్ట్యా, యాత్రికుల నుండి ఎటువంటి రుసుము లేదా ఛార్జీలు విధించవద్దని భారతదేశం మరోసారి పాకిస్తాన్‌ను కోరింది, "అని మంత్రిత్వ శాఖ తెలిపింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు, 'భారతదేశం, పాకిస్తాన్ వచ్చే ఐదేళ్లపాటు శ్రీ కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌పై ఒప్పందాన్ని పునరుద్ధరించాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం మా సిక్కు సమాజం వారి పవిత్ర స్థలాలకు సందర్శనను సులభతరం చేయడం కొనసాగిస్తుంది.' అని ఆయన పేర్కొన్నారు.

పాకిస్థాన్‌లో కర్తార్‌పూర్ మందిరాన్ని సందర్శించేందుకు వీలుగా ఇరు దేశాల మధ్య ప్రత్యేక కారిడార్ అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌లోని దర్బార్ సాహిబ్ ఆలయం నుంచి పంజాబ్‌లోని డేరాబాబా నానక్ మందిరాన్ని కలిపే ఈ కారిడార్ 2019 నవంబర్‌లో ఇటు భారత ప్రధాని నరేంద్రమోదీ, అప్పటి పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌లు ప్రారంభించారు.

పాస్‌పోర్ట్ లేకుండానే భారత్ నుంచి సిక్కు యాత్రికులు ఆ ప్రదేశానికి వెళ్లే అవకాశం కూడా కల్పిస్తున్నారు.

# శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అందుకే.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. శాఖాహారులు తరచుగా ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 విటమిన్ లోపం.. ఈ విటమిన్ లోపం ఉంటే.. కొన్ని స్పష్టమైన లక్షణాలు రూపంలో బయట పడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ వైద్యుల సూచన మేరకు విటమిన్ బి 12 భర్తీ చేస్తూ ఉండాలి. నాడుల ఆరోగ్యం, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, మెదడు పనితీరులకు బి12 అవసరం.. ఈ విటమిన్ లోపిస్తే పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి బి 12 లోపంతో తలెత్తే సమస్యలు ఏంటి..? దీని లోపంతో శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. వీటన్నింటి మీద అవగాహన ఏర్పరచుకోవడం తప్పనిసరి.



. కావున బి 12 విటమిన్ లోపం ఉంటే శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసుకోండి.. విటమిన్ బి 12 లోపం ప్రారంభంలో చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్టు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి కారణం బి 12 లోపం. ఈ లోపం కారణంగా నాడీ కణాలు సమర్థంగా పనిచేయకపోవచ్చు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్టు అనిపించినా మంటగా అనిపించినా వెంటనే వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి. అలాగే విటమిన్ బి12 తగ్గితే రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దీంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడాల్సి వస్తుంది. ఈ కారణంగా గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టినా, గుండె వేగంలో హెచ్చుతగ్గులు గమనించినా బి-12 లోపం ఉందని గమనించాలి. బి 12 లోపంతో బాధపడే వ్యక్తుల చర్మం పాలిపోయి జీవం కోల్పోతుంది. దీనికి కారణం ఎర్ర రక్త కణాల ఉత్పత్తి తగ్గడమే. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి బి12 దోహదపడుతుంది. ఈ విటమిన్ లోపిస్తే రక్తహీనత తలెత్తి, చర్మం పాలిపోతుంది. దాంతో చర్మం లేత పసుపు రంగులోకి మారుతుంది. ఇలా చర్మం రంగు మారితే విటమిన్ బి 12 లోపం ఉందని గ్రహించాలి.

బి12 విటమిన్ లోపం ఉంటే నోటిలో అల్సర్లు, పుండ్లు ఏర్పడతాయి.. అంతేకాకుండా నోట్లో తరచూ పుండ్లు ఏర్పడుతూ.. అవి తగ్గడానికి చాలా సమయం పడుతూ ఉంటుంది.



# గోరువెచ్చని నీరు తాగితే బరువు తగ్గుతారా?

రోజూ వేడి నీరు తాగడం వల్ల శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ పిండుకుని తాగడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఇది శరీరంలో ఉండే విషాన్ని తొలగిస్తుంది. ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉండడమేకాకుండా జీవక్రియ వేగవంతం అవుతుంది. అంతేకాదు బరువును తగ్గించడంలో ఎంతోబాగా సహాయపడుతుంది. అలాగే ఉదయాన్నే వేడినీళు తాగడం వల్ల మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలు దరిచేరవు. రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇది చర్మంలోని టాక్సిన్స్, మురికిని తొలగిస్తుంది. వేడి నీటిని తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా చర్మ సమస్యలు కూడా దూరం అవుతాయి. అంతే కాకుండా చర్మం పొడిబారకుండా చేసి హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. వేడి నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు కరిగిపోతుంది. బరువు అదుపులో ఉండడమే కాకుండా జీవక్రియను వేగవంతం చేస్తుంది. స్నానానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

# పసుపును ఇలా తీసుకుంటే

## ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలం..!



పసుపు-వేడినీరు: ఉదయం ఖాళీ కడుపుతో అర టీస్పూన్ పసుపును ఒక గ్లాసు వేడి నీటిలో కలిపి తాగడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. అంతేకాదు దీనివల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఉపయోగపడుతుంది.

తద్వారా బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక మంట గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వ్యాధితో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది, ఇది దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. పసుపు-పాలు: రాత్రి పడుకునే ముందు ఒక కప్పు వేడి పాలలో పసుపు కలుపుకుని తాగండి. మంచి నిద్రతో పాటు, కొవ్వు కూడా తగ్గుతుంది. అజీర్తి, ఛాతీలో మంట వంటివి తగ్గిపోతాయి. కీళ్ల నొప్పుల నుంచి తప్పించుకోవచ్చు. ఇంకా రక్తపోటు నియంత్రణలో వుంచుతాయి. ఈ పాలలోని గుణాలు రోగ నిరోధక శక్తిని బలోపేతం అవుతుంది. జీవక్రియల పనితీరు మెరుగవుతుంది. దీనివల్ల అదనపు బరవు తగ్గి కంట్రోల్‌లో వుంటుంది. కేన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. కనుక పసుపు పాలను తాగుతూ వుంటే అనారోగ్యాలను దరి చేరనివ్వదు. పసుపు, నిమ్మరసం తాగితే శరీరంలో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపస్తాయి. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. శ్వాసకోశ సమస్యల నుంచి రక్షణ కలిగిస్తాయి. పసుపు, నిమ్మరసం కలిపి సేవిస్తే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. పసుపు, నిమ్మ రసం వల్ల గుండె జబ్బులను దూరం పెట్టొచ్చు. వీటిలో ఉండే యాంటీయాక్సిడెంట్లు, యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఒత్తిడిని తగ్గిస్తాయి. నిమ్మరసం, పసుపు మిశ్రమాన్ని ముఖానికి ఫేస్ ప్యాక్‌లా ఉపయోగించవచ్చు. చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖంను అందంగా మార్చుతుంది. పసుపు - దాల్చిన చెక్క: పసుపు దాల్చిన చెక్క పొడిని కలిపి వేడి నీటిలో తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది, ఇది కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా వేగంగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. పెరుగుతున్న జీవక్రియతో పాటు, పసుపు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది, దీని కోసం శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. ఇది జీవక్రియను పెంచుతుంది,కొవ్వును వేగంగా కరిగిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు వాపు,నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు- అల్లం టీ: తేనె, నిమ్మకాయలతో కలిపి అల్లం, పసుపు టీ తీసుకోవడం వల్ల వాపు తగ్గుతుంది. జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. అల్లంలో జీర్ణం ఎంజైములు ఉత్పత్తి చేసే శక్తి ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సహాయపడుతుంది. కాబట్టి ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావు. పొట్ట ఆరోగ్యం చక్కగా ఉంటుంది. పసుపు, అల్లం ఈ రెండిట్లో కూడా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

కాబట్టి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంటు వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

# ప్యాకెట్ పాలను పచ్చిగా తాగాలా?



చాలా మందికి అల్పాహారంగా ఓట్స్ లేదా కార్న్‌ఫ్లేక్స్ తినడం అలవాటు. కాబట్టి వీరికి తప్పనిసరిగా పాలు అవసరం. ఇంట్లో పిల్లలు ఉంటే ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు తప్పకుండా ఇవ్వాలి. అలాగే చాలా మందికి రాత్రి పడుకునే ముందు గ్లాసు పాలు తాగే అలవాటు ఉంటుంది. కొందరైతే కొద్దిగా పసుపు కలిపి పాలు తాగుతుంటారు. రోజూ పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తక్కువేమీ కాదు. శరీరంలో కాల్షియం లోపాన్ని పూరించడానికి పాలు సహాయపడుతుంది. పాలలో కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, విటమిన్ డి వంటి వివిధ క్రియాశీల పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. నిత్యం పాలు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోగాలు త్వరగా నయం కావాలంటే పాలు తాగడం మంచిది. పాలలో ఉండే అనేక ప్రయోజనకరమైన పదార్థాలు దంతాలు, ఎముకల సంరక్షణలో సహాయపడతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే పాలు కూడా చాలా ముఖ్యం. అయితే చాలా మంది ప్యాకెట్ పాలు వాడుతుంటారు. మార్కెట్ నుండి కొనుగోలు చేసిన ప్యాకేజ్డ్ పాలు ఆరోగ్యానికి సురక్షితమేనా? ప్యాకెట్ పాలను నేరుగా పచ్చిగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? లేదా కాచినవే తీసుకోవాలా? గతంలో ఆవులు, గేదెల నుంచి సేకరించిన పాలను వినియోగించేవారు. ప్రస్తుతం అందరూ 'టెట్రా ప్యాక్' లేదా ప్యాకెట్ పాలను వాడుతున్నారు. అన్ని చోట్లా ఈ పాలను వినియోగించే ట్రెండ్ కూడా పెరిగింది. కానీ ప్యాకెట్ పాలు పాశ్చరైజ్డ్ చేసి ఉంటాయి. పాలను స్టెరిలైజ్ చేసి నిల్వ చేసే ప్రక్రియను పాశ్చరైజేషన్ అంటారు. పాలను 72 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద 15 సెకన్ల పాటు ఉడకబెట్టడం ద్వారా ప్రత్యేక పద్ధతిలో ఎక్కువ కాలం నిల్వ చేయడానికి పాశ్చరైజ్ చేస్తారు. మార్కెట్‌లో స్టెరిలైజ్ చేసి ప్యాక్ చేసిన పాశ్చరైజ్డ్ పాలను కాగబెట్టకుండా పయోగించవచ్చని చాలా మంది అనుకుంటారు. కానీ స్టెరిలైట్ చేసినా మరిగించకుండా పాలను నేరుగా తీసుకోవడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువట. కాబట్టి పాశ్చరైజేషన్ పాలను తప్పనిసరిగా కాగబెట్టి వినియోగించాలి.

# రాత్రిపూట మీకు ఒక్కసారిగా చెమటపడుతోందా..?

రాత్రిపూట చెమటలు పట్టడం అనేది ఒక సాధారణ సమస్య. దీనికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ అధిక చెమట ఉంటే జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతం. రాత్రిపూట ఎక్కువగా చెమటలు పట్టడం వల్ల కలిగే కారణాలు మరియు ప్రమాదాలను ఇక్కడ తెలుసుకోండి. 1. హార్మోన్ల మార్పులు: శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల రాత్రిపూట విపరీతమైన చెమట పట్టవచ్చు. ఇది 45-55 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో మోనోపాజ్ దశకు సంకేతం కావచ్చు. ఇంకా, థైరాయిడ్ వంటి సమస్యలు చెమటను కలిగిస్తాయి. 2. ఒత్తిడి, ఆందోళన: అధిక ఒత్తిడి మరియు ఆందోళన కారణంగా, శరీరంలో అడ్రినలిన్ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది చెమట సమస్యను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రణలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. 3. నిద్ర లేకపోవడం: మీరు రాత్రంతా మేల్కొని ఉంటే లేదా కొన్ని కారణాల వల్ల నిద్రపోలేకపోతే, అధికంగా చెమట పట్టవచ్చు. నిజానికి నిద్ర లేకపోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి చెమట పట్టే సమస్య వస్తుంది. 4. తక్కువ బ్లడ్ షుగర్: రక్తంలో గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉంటే హైపోగ్లైసీమియా అని పిలుస్తారు. ఈ పరిస్థితుల్లో విపరీతమైన చెమట సాధారణం. రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉండటం వల్ల, అడ్రినలిన్ హార్మోన్ రాత్రిపూట ఎక్కువగా విడుదల అవుతుంది. దీని కారణంగా చెమట గ్రంథులు చాలా చురుకుగా



మారుతాయి. 5. క్యాన్సర్ వంటి వ్యాధి లక్షణం: కొన్ని రకాల క్యాన్సర్లలో రాత్రిపూట చెమటలు పట్టవచ్చు. ఇది ఎక్కువగా రక్త క్యాన్సర్ అయిన లింఫోమాలో జరుగుతుంటుంది. అంతే కాకుండా మధుమేహం, గుండె జబ్బులు వంటి తీవ్రమైన జబ్బుల్లో రాత్రిపూట శరీరం ఎక్కువగా చెమట పడుతుంది.

# రెండు అరచేతులు కాసేపు రుద్దితే

అప్పుడప్పుడు చాలా మంది రెండు అరచేతులు రుద్దుతుంటారు. రెండు చేతుల అరచేతులను రుద్దడం ముద్రా దోషమని చాలామంది నమ్ముతారు. అలాగే చాలా మందికి తరచుగా చెమటతో చేతులు తడిసిపోతుంటాయి. ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువగా సంభవిస్తుంది. ఇలాంటప్పుడు కూడా చేతులు మళ్లీ మళ్లీ రుద్దుంటారు. చాలా మంది ఎగ్జామ్ హాల్‌లో కూర్చున్నప్పుడు లేదా ఇంటర్వ్యూ ఇస్తున్నప్పుడు టేబుల్ కింద పదేపదే చేతులు రుద్దుతుంటారు. పరీక్షలు లేదా ఇంటర్వ్యూల ఒత్తిడి నుంచి బయటపడటానికి ఇలా చేస్తే ప్రయోజనం ఉంటుంది. భయం, మానసిక ఆందోళన, చంచలత్వం సంభవించినప్పుడు కూడా దీన్ని చేయవచ్చు. ఈ విధానం మనస్సుకు సానుకూల శక్తిని ప్రసారం చేయడానికి ఉద్దీపనగా పనిచేస్తుంది. ఈ ముద్ర మానసిక స్థితిని నిర్వహించడానికి, మనస్సును శాంతపరచడానికి కూడా సహాయపడుతుంది. రెండు



చేతుల అరచేతులను రుద్దడం వల్ల కలిగే ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. రెండు చేతుల అరచేతులను రుద్దడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అప్పుడు శక్తి ప్రసారం అవుతుంది. మంచి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది సహాయపడుతుంది. మీరు ఎప్పుడైనా ఏకాగ్రత లోపిస్తే లేదా అనిశ్చితితో బాధపడుతుంటే, ఈ విధానాన్ని ఉపయోగించవచ్చు. చేతులు రుద్దడం కూడా నాడీ ఉద్రిక్తతను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. మీరు ఏదైనా విషయం గురించి ఆందోళన చెందుతుంటే రెండు చేతుల అరచేతులను రుద్దడం ద్వారా మీరు దీనిని అదిగమించవచ్చు. ఈ ట్రిక్ శారీరక అలసటను కూడా అదుపులో ఉంచుతుంది. ఆనందం, విచారం, నిరాశ, వీటిలో ఏదీ అతిగా ఉండటం మంచిది కాదు. దాంతో మనసుపై ఒత్తిడి పెరుగుతుంది. శారీరక, భావోద్వేగ బాధల నుంచి ఉపశమనం కలిగించి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంటాయి. మనస్సు చంచలంగా ఉంటే లేదా నాడీ ఉద్రిక్తతను నియంత్రించలేకపోతే నిద్ర రాదు. కాబట్టి మీరు రాత్రి నిద్రపోయే ముందు రెండు చేతుల అరచేతులను రుద్దడానికి ప్రయత్నించవచ్చు. శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయపడుతుంది.

# ఈ రెండు డ్రైఫ్రూట్స్‌ని నానాబెట్టి తింటే కళ్లు చెదిరే ఆరోగ్య ప్రయోజనాలు!

బాదం.. ముందునుంచీ ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతారు. వీటిని ఇప్పటికి చాలా మంది రాత్రి నానబెట్టి ఉదయాన్నే తింటారు. ఎండుద్రాక్ష రాత్రి నానబెట్టి ఉదయం చూడగానే అవి తిరిగి పండులా మారుతాయి. ఇక, బాదం, కిస్‌మిస్లలో విటమిన్ ఈ, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్పలంగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అంతేకాదు జీర్ణ క్రియ కూడా ప్రోత్సహిస్తుంది. మీ చర్మం ఆరోగ్యకరంగా మెరుస్తూ కనిపిస్తుంది. బాదం, కిస్మిస్ నానబెట్టి తీసుకోవడం వల్ల ఇందులో ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ సహజ సిద్ధమైన శక్తి రూపంలోకి మారుతుంది దీంతో మీ ఎనర్జీ లెవెల్స్ రోజంతా ఉంటాయి. అంటే నానబెట్టిన కిస్మిస్ తీసుకోవడం వల్ల రోజంతటికీ కావాల్సిన శక్తి అందుతుంది. కిస్మిస్ నానబెట్టిన నీరు తీసుకోవడం వల్ల బోలేడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. నానబెట్టిన ఈ బాదం కిస్మిస్ తీసుకోవడం వల్ల జీవ క్రియ కూడా మెరుగుపడుతుంది. దీంతో కడుపు సంబంధించిన సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా నానబెట్టిన కిస్మిస్లు ఎఫెక్టీవ్‌గా పని చేస్తాయి. వీటిని తరచూ మన డైట్లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు పుష్కలంగా ఉంటాయి. నానబెట్టిన బాదం కిస్మిస్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈ కిస్మిస్ తీసుకోవడం వల్ల ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం, బిపి లెవెల్స్ ని కూడా అదుపులో ఉంచుతుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. బాదం నానబెట్టి తినడం వల్ల మెదడు కణాల్లో ప్రోటీన్లు ఎక్కువగా అబ్జార్బ్ చేసుకుంటుంది. బాదంపప్పులోని ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ అంతా కూడా బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. నల్లద్రాక్షని ఫైబర్ జీర్ణ సమస్యల్ని దూరం చేస్తాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**